BROWN BOOK

TIGHT BINDING BOOK

UNIVERSAL
LIBRARY
OU_204439
UNIVERSAL
LIBRARY

# లీలావతి.

(మొదటిభాగము)

సూరాబత్తుల సూర్యనారాయణగారు.



ప్రకాశకుడు

ప్రగళ్లపాటి ధనరాజు

బుక్కుసెల్లరు,

రాజమండ్రి.

స్వామ్యములు
ప్రకాశకునివి

మొదటికూర్పు.

భావ మార్గశిరము.

1934.

డిశెంబరు

శ్రీ ప్రభాసీ ప్రెస్,

రాజమండ్రి.

# వాణీగ్రంథమాలవారి గ్రంథాలు.

౧ పల్లెటూరు పడుచులు
పే 110
అనేక పత్రికలచే కొనియాడబడిన చక్కని కథలసంపుటి. ముద్దులొలకు తేటతెలుగున వ్రాయబడి ఎంతయు నీతిదాయకముగనుండును. ౦-౮-౦

౨ చదువుకొన్న భార్య
పే 160
ఇదియొకసాంఘికనవల, సాంఘికదురాచారములను, చెడునడతలను, ఖండించుచు వ్రాయబడినది. హృదయమున కాహ్లాదమును గూర్చును ౦-౮-౦

౩ చదరిహారము
పే 140
ఇదియొక కథలసంపుటి. వ్యంగ్యశైలితో వ్రాయబడి చదువుట కెంతయు ఆనందమును గూర్చును. అనేక పత్రికలచే పొగడబడినది. ౦-౮-౦

౪ భూగృహము
పే 130
భయంకరమగు డిటెక్టివునవల. హత్యలతో నిండి భీతిని గొల్పును,

౫ తానాజీ
పే 140
చక్కని చారిత్రాత్మకనవల. ప్రతిజ్ఞాపాలనకొరకు-ప్రియురాలిని సహితము గోలుపోయి రణరంగమున హతుడై పోయిన తానాజీచారిత్రము.౦-౮-౦

౬ లీలావతి
పే 160
చక్కని సాంఘికనవల. క్రొత్త పోకడలతో నిండినది. ౦-౮-౦

వాణీ గ్రంథమాల, రాజమహేంద్రవరము.

# ప్రణయమహిమ

(సాంఘిక నవల)

వరశుల్కాలకై ఆశపడి కొడుకుల ఉద్దేశాలను గంగ పాలుజేసే తండ్రులకు బుద్ధి, కూతుళ్ళుగల తండ్రులు కట్నా లీయలేక అల్లుళ్ళకై వెతకుటలో పడ్డకష్టాలు—సంతానం బ్రోకర్ల పన్నాగాలు— కళ్లకుకట్టిన ట్లుంటాయి. తిండిగ్రిసాటతీసి, తాము వలచిన పిల్లను పెళ్లాడినవారు బహిష్కరంపబడి పడుపాట్లు చదిదినప్పుడు వొళ్లు పులకరిస్తాది సంఘంలో వోట్లు, వలసుల్క వివాహాలు, యింకా యెన్నో విషయాలు ఆచరించాల్సినవి వున్నాయి.

1 2 భాగాలు రు 1—0—0

# భయంకర బడాచోరు

(పరిశోధకనవల)

కొత్తపోకడలు సహజచాతుర్యాలు— యుక్తులు—చదవండి మీకే తెలుస్తాయి ఆఖరునరకు బుక్కువదలరు, పూర్తిచేస్తేనేగాని.

1, 2, భాగాలు రు 1—0—0

భయంకరనారీపిశాచి, ప్రతాపదౌర్జన్యము, భయంకర రాగేశ్వర చక్రవర్తి 3 నవలలు ఒక్కొక్కటి 0—12—0 యీమూడు ఒకేపర్యాయము కొన్న వారికి రు2—4—0 కే యివ్వబడును. యింకా అనేక రకాలు నేటికాలపు పుస్తకాలు వున్నాయి మావద్ద కేట్లాగుతో—

ప్రగళ్ళపాటి ధనరాజు. బుక్కుసెల్లర్, రాజమండ్రి.

# లీలావతి

## ౧

సూర్యోదయ మింకను కాలేదు. పక్షులు కిలకిలారావములు చేయుచు నాహార సంపాదనమునకై బయలువెడలినవి. మందమారుతము చెట్లకొమ్మలపై నుయ్యాలలూగుచు హాయి నొనగూర్చుచున్నది. దిక్కులు విలాసవంతములై నేత్రపర్వమును గావించుచున్నవి. లోకబాంధవుడు కిరణసముదయంబునుండి వసంతమును సరసీరుహముల కుపాయనముగఁ జలుపుచు బయలు వెడలినాడు. లేతచిగుళ్ళనుదాల్చిన నానావిధ వృక్షజాలము ప్రకృతి కలంకారభాజనమై తనరారుచున్నది. గాయనీమణియగు కోకిల పంచమస్థాయిని ప్రణవగీతమును రసోదంచితముగఁ బాడి యింపును నింపుచున్నది. ఇంటి యావరణమున నూతిచెంగటగల పొగడగున్న మొదట గట్టఁబడిన గచ్చు తిన్నెపై బాలయొకతె పలుదోముకొనుచున్నది. చిరుగాలిచే తూలియాడు ముంగురుల నెడమచేత సవరించుకొనుచు నూతి చెంగటి కరుదెంచి మొగమును కాళ్లను గడుగుకొని పైఁట చెఱఁగున దుడుచుకొనుచు పూలచెండ్లచెంగట కరిగి గులాబి పూవులను మల్లెలనుఁ ద్రుంచి యింటిలోనికిఁ జనినది. వాటిని పూలసజ్జయందుంచి తనపనులను చూచుకొనుచున్నది. యువకుడొకఁడా యెడకు చనుదెంచి పనిచేయుచున్న బాలికను నుద్దే

శించి లీలా! జయదేవమహాశయు డెందుండెనని పలుకరించెను. అదివిని యామె వారింకను వెలుపలికివచ్చిన జాడపొడకట్టలేదు. లేచిరో లేదో తెలియదు. నీవింకను పొలమునకుఁ జనక మసలితి వేమి. చేయవలసిన పనులను రాత్రి చాలసేపటివరకును మాట్లాడినవాడవు నేడు చేయవలసిన కార్యములను తెలిసికొనలేక పోతివా? ఇంత యప్రిమత్తత కూడదని తెలియనైతివిగదా

విజ—పరాకుపడి కనుగొనని విషయమునకైగాదు నే నిపుడు ముచ్చటింపవచ్చినది. ధాన్యమునుగొనుటకై వచ్చిన శేరగాండ్రు మీయాయజమానితో మాటలాడవలయును పిలువ మని పలుకుటచే నిలువవలసి వచ్చినది. లేకున్న నీపాటికె పొలమునకుఁబోయి పనియందు నియుక్తుడనై యుందును. రాత్రి యజమాని నియమించిన కార్యములు వేగముగ చేయింపవలసిన వేవియులేవు. అయినను చేయవలసినవానిపట్ల జాగుచేయుట గాని స్వైరపడిచేయించి పాడుచేసిగాని యుంచువరకు నెఱుగను. ఇకముందును జాగ్రత్తపడి సంచరింపఁబోను. ప్రమాదము రాఁగూడదు. నాకాపాటి ధైర్యముకలదు. వివేకమును కలదు.

లీలా—విజయా! నా పలుకుల కలుకజనించినదా! అశ్రద్ధ యెంతమాత్రమును తగదనియు, యజమానికి చికాకు గలుగునట్లు నడచుకొనుట మంచిది గాదనియు, హెచ్చరించితిని గాని నిన్ను శాసించుటకుగాదు. మన ముభయులము నొక్క తీరువారమగుటచే మెలకువగలిగి వర్తించుట మేలుగదాయని సూచించితిని.

నిజ—నిజమే. యజమాని కనుసన్నలలో మెలగుచు కార్యములను నెరవేర్చుట యుపాయము లేకుండకుండును సందేహములేదు. యజమాని మంచివాఁడు. దయార్ద్రహృదయుఁడు. కన్నబిడ్డలను జూచునట్లు మనలను జూచుచుండును. ఏలోపమున్నను సవరించుకొనిపోవును. కఠినమాట యనఁబోఁడు. అందులకుఁ దగినట్లు భయభక్తులతో సేవించుకొనుచుంటిమేగాని చనువిచ్చెనుగదాయని చంకెక్క ప్రయత్నించుటలేదు. నియామక కార్యంబులనేగాక యెప్పుడేపని నియోగించినను శక్తి వంచనలేకుండఁ బాటుపడి నెరవేర్చుచుండును. ఎంతటివారలకును లోపములుండకపోవు. పరులుచేయుపనులలోని కష్టములను కనిపెట్టగలిగిన యజమానికడనైనను స్వేచ్ఛగ మెలగఁ రాదు. చేసిన కొలందియు లోపములనెంచువారి కడ నూడిగముసేయుట దుఃఖభాజనము. అంతకంటె నరణ్యవాసము సుఖమును గలిగింపగలదు. కష్టముల పాలఁబడనున్నప్పుడు సత్ప్రవర్తనగలవారు సహితము తప్పించుకొనఁజాలరు. కీడులో మేలనునట్లు మనయజమాని చాల సరసుఁడు. మనమదృష్టవంతులము. భాగ్యవంతమయిన సుఖజీవనము పూర్వజన్మసుకృతవంతులకుఁగాని యన్యులకు సమకూడదు. ఒకరికున్నది మనకుకావలెనని యాముదము పూసికొని బూడిదపైఁ బొర్లిన నంటుకొనఁ బోవునదుండదు. యోగజాతకుఁడు బీదవానియింటఁ బుట్టినను పట్టినదెల్ల బంగారమై లోకులాశ్చర్యమునమునుగునట్లు చిరకాలములో కోటీశ్వరుఁడు కాఁగలఁడు. యోగభా

గ్యములేని సంపన్నుఁడు సన్మార్గవర్తియు, జాగరూకుఁడునయ్యు నేవగుమిఱింగిన వెలగపండుపగిది సంసారము గుల్లయై బీదవాడుగమారును. బుద్ధిమంతులగు లోకజ్ఞులు భగవద్విలాసమను చుందురు. పైమార్పునకు కారణమదియని నిర్ధారణచేయఁగల ధీమంతులు కానరారు. లోపమేమియు గలుగకుండ నింతవరకు కాలము సుఖముగా జరుగుచున్నదనియు, గడచినకైక్కతిమని యనుబలాటపడనగును. ప్రతాపుడు పరిదాపు పక్షముదినముల నుండి కంటఁబడుటలేదు. నీవెల్లపుడు నింటనుండుదానవుగాన యాతనిరాకపోకలు బాగుగఁదెలియగల వీలుగలదు. అతని నడవడినిగూర్చి పురజనులు పలువురు పలువిధములఁ జెప్పుకొనుచుండిరి. ఆపలుకులు తండ్రిచెవులఁ బడినవేమోయని భయపడుచుంటిని. నీవాతనింగూర్చి యేదియేనివినియుంటివా. కమలకేమైన దెలియునా! మీరుతీరుబడిగ లోకాభిరామాయణములను తడవునెడ ప్రసంగమున తగిలినదా?

లీలా—విజయా! ప్రతాపునిగూర్చిన గొడవేదియు నాకాకలింతకురాలేదు. ఇంటనేమూలనో పడియుండు మాకెట్లు తెలియుఁగలదు. జయదేవమహాశయునకు తెలిసినదనియెంచుటకు వీలులేదు. అదియు ననుమానాస్పదము. ఏమందువా అతనికిఁ తెలిసినసంగతి తనయకు దెలుపకమానఁడు. కమల వినియున్న యంశమేదియేనియు నాచెవులఁ బడవేయకుండనుండలేదు. ఇంతదనుక నట్టిదేదియునావరకు ప్రాకకుండుటచే తండ్రిచెవినికిడిలోనికి

రాలేదని నిశ్చయింపవచ్చును. నీవనినట్లాతఁడీమధ్య నింటగను పించుటలేనిమాట సత్యము.

విజ—జనకుడాఁతనిఁగూర్చి యడుగుటలేదా.

లీలా—అడుగుచునేయుండవచ్చును. సవరణగ సమాధానముఁజెప్పగల మీజనయిత్రి రాధ ప్రతాపునిపైగల యనురాగముపెంపున వచ్చెననియు, వచ్చివెళ్లెననియు, యాతనిలోపములను గప్పఁజెప్పుచుండును. ఆతనిదుడుకుదనము తెలియక కాదు. తల్లిలేనికారణముననో, పెంచినవిశ్వాసముననో తండ్రి మందలింపబోయినపుడెల్లనుప్రతాపునివెనుకవేసికొనిచాలులెండి 'యెక్కడానియెక్కడు' తల్లిలేనివాడు మీరెల్లపుడునురాపులు బెట్టుచుందురు. తల్లిలేనిబిడ్డకు దైవమేలేనట్లు" మీరడలగొట్టి న బెంగచే బెదరి యెక్కడికేఁయు పోగలడు. అపుడు మీకెంత విచారముకలుగునో తలచుకొండు. మీకుభయమందియె యింటిపట్టునంటుటలేదు. పిల్లలాగడముచేయరా. లేకలేకకలిగినవాఁడు నాలుగేండ్లు పైఁబడిన వాడే మంచియూరిందా కాఁగలడు. ప్రతివాఁడును పుట్టగానే నేర్చుకొందురా మంచినడవడి. ఊరకొందురూ. యీపాటికని యెదురుకొని మాటలాడుచుండును. అందుచే మఱింత మీఱిపోయినాడు. రాధకు నీయందుకంటె ప్రతాపునియందు దయ మిక్కుటము, ఆమె నీతల్లివలెనే కనుపించదు.

విజ—తల్లిదండ్రులు బిడ్డలయెడ గారాబముచే సరియైనమార్గమున నడిపింపక పాడుచేయుచుందురు. మొఃక్కగానున్న

నాడువంచక మానైనవెనుక వంచజూచిన సంగునా? స్వంటగల ముసలమ్మల ముచ్చటదీర్చుటకై బిడ్డల నాగడముగ బెంచుట చాలపొరపాటు. చెడినవారిని బాగుచేయుట, చెడ్డయలవాటులకు లోనైనవారిని మంచిమార్గమునకు ద్రిప్పుట సుకరమైనపని గాదు. నేను విన్నదానినిబట్టి బాగుపడవీలుగలదని యూహింపజాలను. పెద్దయొత్తులలో పడినాడు. పరువుప్రతిష్ఠలుగల కుటుంబము. పదుగురుకాశ్రయమైనసంసారము. తుదకేమగునో చెప్పలేను. ముసలివానియూపిరియుండగనే ముంచివేయునట్లగుపించుచున్నది. అతనిముప్పా గడువనిచ్చిన బాగుండును.

లీలా—అతనివర్తనమునుగూర్చియింతయాందోళనపడుచుంటివేమి. ఏమంతపుట్టిమునకవచ్చినది. అతఁడనుసరించుచున్న దుర్మార్గమేది. నాకాతనిదోషము నెఱిఁగింపుము.

విజ—ఆడువాండ్రు రహస్యమును రక్షింపజాలరు. నేనువిన్నవిషయములను నెఱింగించితినేని కమలకుచెప్పక మానవు. ఆమెవినినచో తండ్రికి దెలుపక మానదు. అదివినినచో జయదేవుని మనమున కాయాసము గలుగును. పరితాపపడి విని నాయందు క్రోధము వహించును. తండ్రికొడుకులమధ్య తంత్రముకల్పించి విరోధమును పెంచితినని వాడు నానెత్తిపై బడును. ఇంటిగుట్టు లంకకుచేటను నట్లింటనున్న మనము యజమాని కుమారుని యల్లరిపాలు గావించితిమని లోకము నిందించును. యజమానియు మనమె యల్లరికి కారకులనుగా భావించును. యజమానిమన్ననకు పాత్రులమగుచున్న మనకు నేటి

నుండి నిరసనభావమునఁ జూడఁబడుగతి తటస్థించును. చౌక వస్తువు బాజారునబడ్డట్లు, ప్రతాపుని విపరీతపు వర్తనము మితి మీరినప్పుడు లోకమున వెల్లడికాకమానదు. అంతదనుక తాళియుండుట మనకు శ్రేయము. అంతకువచ్చినప్పుడు మనము వచింపనక్కరలేకయె తండ్రికి తెలియగలదు. అదియె యుత్తమము. సజ్జనోత్తముఁడగు జయదేవుఁడు కుమారుని మరంతములను విని యెట్లుసహింపగలఁడో తోచుటలేదు. ఇల్లుద్ధరించ గలతనయుఁడా తతాయియై వర్తించుచుండెననివిని, వంశగౌరవము వల్ల కాటబడుచున్నదని చివికి, పేరుప్రతిష్ఠలు తగలబడుచుంటకు చింతించి, నలుగురిలో తలయెత్తుకోనలేక క్రుంగి, మతిపోయి మరణించునేమో హరిహరీ! అసలమనపాట్లు తెలప నేమార్గమునుపట్టునో. ఇంతకును విధి తప్పింపగలవారెవరు. భగవానుఁడా! యజమానిగౌరవమును నిలువబెట్టుము. మాతి నిలువనీడ కాదగిన ప్రతాపునిబుద్ధిని దుర్మార్గమునుండి మరలించి కాపాడజూడుము. సకలమును శుభముగ పరిణమింపఁజేయుము. నిన్ను హృదయపూర్వముగ ప్రార్థించుచున్నాడను. అదిగో కమల యీవంకకేవచ్చుచున్నది. ఈప్రసంగమును విడువవలెను.

లీలా—జయదేవుడు గారెచ్చటనున్నది కమల నడిగి తెలుసికొనుము.

విజ—కమలా! వర్తకులు తమతో మాటలాడుటకు విజయునితోకలసివచ్చియుండిరని నాన్న గారినిపిలువుము.

కమ.—వారిట కేవచ్చుచుండిరి. నేఁబోయిపిలువవలసినపని లేదు. విజయా! పలకబారిన యరఁటిగెల లేమయిననున్నచో తప్పకపంపించుము.

విజ.—నాలుగునాళ్లు తాళినగాని రంగుతిరిగినగెలలు కానరావు. నేఁడు తిరుగవెతికించెదను. ఉండిన సాయంకాలము పట్టించుకొని వచ్చెద.

అంతలో జయదేవుఁడటకువచ్చుటయు విజయుఁడాయ నను తానుపనుపఁబడిన కార్యమును నివేదించి ప్రొద్దెక్కుచున్నది మీరువారితోమాట్లాడుఁడు. నేపొలమునకుఁబోయెదనని పలుక వారిమాటలు ముగియువరకునుండుము, అనంతరము పోవచ్చు ననుచు విజయునితో సభసావడిలోనికి జనియెను—

## ౨

ఓరుగల్లున కనతిదూరమున దట్టమైన యడవిగలదు. అందు చిన్నచిన్న పర్వతములు లెక్కకుమిక్కిలిగ నున్నవి. దూరమునుండి చూచువారల కవి యున్నతముల పిడిగేనుగు లను భ్రాంతిని గలిగించుచుండును. పర్వతప్రాంతమగు భూభాగ మంతయు నానావిధములగు చెట్లచే నిండి దట్టమగు పొదలచే యావరింపఁబడి క్రూరమృగముల కనుకూల నివాసస్థానముగ నున్నది. కట్టెలుకొట్టి యమ్ముకొనువారును, వేటకాండ్రును

తక్క నితరులానంక కేగజంకుచుందురు. పగలు మూడుయామ
ములు గడచిపోయినవి. అరణ్యప్రాంతమున పశువులను మేపు
గొల్లలు సమయమునను సరించి యందందు మేయుచున్న పశువు
లను మళ్లించి మందగ చేర్చి పాటలను పాడుకొనుచు పురము
నకుఁ దోలుకొని పోవుచుండిరి. దట్టమగు డొంకలనుండి సంచే
స్లి వెలువడి పచ్చని గరికపరకలను నోరికి గంతులువేయు
చున్నవి. దుప్పులందముగ పేరెములువారుచు సవసవలాడు
చిగురు కొంపముల కెల్ల బాకెకొసలగొరికె నెమరువేయుచున్నవి.
నెమళ్లు విలాసముగ సంచరించుచు నొకచో గుంపుగచేరి పురు
లను చక్రాకారముగ విప్పి నాట్యము చేయుచున్నవి. సందిమా
గధులచందముగ శకుంతసంతానము భగవద్విలాసమును స్తోత్ర
ము సలుపుచుండెను. బసివిరెడ్డి బొటసారు విరుప్ప రాసముయ
మున సన్నని కాలిబాటనుబడి యరణ్యములోనికిఁ బోవుచుం
డిరి. వారిభుజములపై బరువగు మూటలుగలవు. అందుచే
వారి గమనము మందముగనుండి యడుగులు లెక్కింపవీలుగల
దిగ నుండెను. వెనుక నడచువాడు ముందువానితో సోమా
నాయుడు కొంతగుంపును యజమాని కొంతగుంపును వెంటఁ
బెట్టుకొనిపోయి పది దినములు కావచ్చినదికదా వారింకను రా
కుండుటచే పట్టుబడిరేమో యను యనుమానము గలుగుచు
న్నది. భత్యములు ముట్టుచున్నవేగాని రెండు నెలలనుండి జీత
ములు కండ్లబడుటలేదు. ఇంట ముసలిది వస్తులేక పస్తుపడి
యుండి యెట్లు కాలముగడుపుచున్నదో తెలియదు. పదిరాళ్లు

పట్టుకొనిపోయి దానిచేతఁబెట్టి వచ్చిన బాగుండునని యూచు చుంటిని. మొన్ననతఁడు పోవునప్పుడు తిరిగివచ్చి ఫలములనిచ్చెదనని చెప్పిపోయెను. ఇప్పటికింకను రాలేదు. మంచిలాభము కలుగునని గొప్పచెప్పుటచే నేమోకాఁబోలుననుకొని నమ్మి నచ్చియుంటిని. తెచ్చినదంతయు నాగ నేనుకలతో భోగము ననుభవించుటకును, మూటగట్టుకొనుటకును సరిపోవుచున్నది. మనలను జూచుజాడకనుపడదు. కూటికిని గుడ్డకును కఱవైన పాటువలన లాభమేమి. కష్టపడినదానికి తగినఫలములేనప్పు డెందుకీబెడద. ఎవరింటనూడిగము చేసిన జీవనోపాధికలుగదు? పరుగిడి పాలు త్రాగుటకంటె నిలకడగనుండి నీరుద్రాగుట మేలని న మాట సార్థకమయినది.

సోము—దాసు తొందరపడకు. పెద్దమొత్తమేదియైన చేపడనిమ్ము. సరిగ పంచికొందము. అప్పు చేయుసివో యేచెరు పుసిళ్ళు తాగిగలరు, ఈసారి మనల వెంటబెట్టుకొని వెళ్ళినపుడు మనచేతజిక్కిన దానిని రక్షించుకొనుమాత్రము జూచుకొందము. అది మంచిసదుపాయమనుయినదిగ దోచుచున్నది. దానివలన తులమొ దుగ్గానియో మిగుల గలదు. అట్టి దేదియు సమకూడక పోయినచో యొక సలాముకొట్టి యిందుండి లేచిపోవము.

దాసు—రెండుతడవలు తెచ్చిన మొత్తములో మన కండ్లనిళ్ళు తుడుచుటకైన నొక్క కాసు చేతబెట్టలేదుగదా. ముందేదో యొరగదోయగలడనుకొనుట వట్టి భ్రమ. సమయు

ము మాది మనయింతట మనమె యవకాశము ననుసరించి యుంకెమకొందమనుచుంటివి. అది బాగుగనున్నదికాని యెటు వంటి యవకాశము కలుగుననుకొందమా యెడనైనను చేతబడిన దానిని తడవి గుంజుకొనక మనకు దక్కనిచ్చినప్పటిమాట. అట్టి సమ్మతము నాకులేదు. వారు సామాన్యులా? తుదకదియు చూచితిమే యిప్పటి వీలునుబట్టి చేయదలచినదేదియో చూచు కొందము. అవిమానసబడి చేయుకొలువు లాభకారియగునా? నీవింతగ చెప్పుచున్నమాట నిజమెంత వరకునచ్చునదియు చూచెదగాక. ఆమాట నీవెన్ని దక్కించుకొనునదియుఁ జూచు టకుగాను సమ్మతితో నుండ నిశ్చయించుకొంటిని.

ఈమాటలు పూర్తియగునప్పటికి పర్వతసమీపమునకు వచ్చిచేరిరి. తెచ్చినమూటలను లోయముందు దింపిరి. లోని కొకడుపోయి కొందరిని వెంటబెట్టుకొనివచ్చి తామును వారును గలసి తెచ్చిన సరకులను భద్రముగ గొనిపోయి గుహలోనికి చేర్చిరి. అనంతరము లోనమాటలాడుచున్న భైరవభీము లుభ యులును సరకులనుదెచ్చిన దాసును సోములును పురమునగల సంగతుల నేమి తెలిసికొనివచ్చిరి, ప్రజలేమనుకొనుచుండిరి తెలు పుడని వారుచెప్పినమాటలనువిని తామాలోచించినప్రకారమా రాత్రిపోవలసిన గ్రామమునుదెలిపి భైరవునితో పదుగురు పోవ లయుననియు, భీముడు నలుగురిని వెంటబెట్టుకొని యజమానికి సాయపడబోవలయుననియు తగునేర్పాటులను గావించి వంట వేగముగ గావించి భోజనయవశిష్టమును దీర్చుకొని కత్తులను

కఠారులను బట్టుకొని గుహాకిరువురను కావలియుంచి యెవరింకో నెవరు పోవలసినదియు తెలిపి గుహానువిడచి లోయనతిక్రమించి యరణ్యమునుదాటి రెండు తెగలుగవిడి వారువారు పోవనిశ్చయించుకొన్న వంకలకుఁ బోవుచుండిరి. భైరవుడు తనవెంటవచ్చువారలకు వారువారు చేయవలసినపనులను నియమించెను. అంతట దూరమునుండి వచ్చుచున్న బండియెద్ల మెడలకుగట్టిన గంటలమ్రోతయు, పల్లకిమోయు బోయీల యొంకారనాదమును సన్నగవినవచ్చుటచే పెండ్లివారెవరో తర్లిపోవుచుండిరని యెంచి భైరవుడు తనతోడివారలను హెచ్చరించి నాలుగడుగులు ముందుకునడచి వీలుగనున్న చోటను నిలిపి బండ్లువచ్చుటను కనిపెట్టుచుండెను. తారసించినవి. చుట్టుముట్టి దోచుకొననియమించెను. భైరవుని నాజ్ఞ తెలిసికొని పదిమంది యొక్కపట్టున బండ్లపై బడి పెట్టెలనులాగి మూఠావారి మెడలలోనివి దెంపుకొని పల్లకిలోనున్న వానిమెడలోనివి యూడబీకి యరఘడియలో నాప్రదేశమునుండి మాయమైపోయిరి. కొంతదూరము పోయి పెట్టెలను విడగొట్టి తమకుకావలసిన వస్తువులను బట్టలను పనికివచ్చునని తోచిన పెట్టెలయందు భద్రపరచుకొని తక్కినవానినందు విడచి లేడిగుంపువలె చెదరిన బిక్కబలమును జూపి నివాసమునకు జేరుకొనిరి. మెడలను తడవి తెంపుకొనిన పట్టున సొమ్ములు దాసుతమచేతి కందినమట్టుకు గుప్తముగ జాగ్రతచేసికొనిరి. తక్కినసొత్తును బట్టలును భైరవుడు పదిలపరచవలసినచోటున భద్రపరచెను.

నలుగురిని వెంటబెట్టుకొనిపోయిన భీముడు యజమానికొరకందందు వెదకి యాతనిజూడ తెలియక తిరిగి గుహానుచేరుకోనుతలంపున బయలుదేరి యొక వోట బసచేసి యందున్న సంపన్నగృహస్థుని యింటిగుట్టును దెలిసికొని యాయింటికి కన్నము వేసి లోనప్రవేశించి సొత్తు నపహరింపఁజూచుచుండ నింటి యజమానిమేలుకొనిదొంగలుప్రవేశించిరని గ్రహించి వేగముగ పట్టాకత్తి నందుకొని వెనుకపాటునబోయి యిద్దరియాయువును మట్టముచేసి భీమునిపైన నుఱికెను. అదిభీముడు తప్పించుకొని మిగిలిన యిరువురితోడ నొక్కదారిన వీధినిబడి పలాయనసూత్రమును పఠించి బ్రతుకుజీవుడాయని యుడాయించి యరిణ్యముచెంతకుఁజేరి తిరిగి చూచినాడు. భీముని వ్యవసాయము వలన ఫలితమేమియు లేకపోవుటయెగాక నమ్మినబంట్లిరువురు కత్తివాత కెరయై యసువులు గోలుపోవుటకు చింతించుచు పరాభవమునకు లజ్జించుచు గుహకు చేరుకొనెను. అంతకుముందుగ యజమాని తాను దోచుకొనిన పెద్దమొత్తమును పట్టించుకొని వచ్చియుండెను. సూర్యోదయ మయినది. గుంపు కాలకృత్యములను దీర్చుకొని విశ్రమించిరి. వంట నలుగురు వేగముగ పనిచేశి సిద్ధము గావించిరి. భోజనములను జేయుచు తాము చేసిన దండయాత్రలోగావించిన దుండగములును దోచుకొనిన విధానమును, పెట్టినబాధలకు ప్రజలుసహింపలేక వారిసొత్తులను తమకిచ్చివేసిన సంగతులను ప్రజ్ఞగఁ జెప్పుకొనుచు మధ్యమధ్య నవ్వుకొనుచుండ భీముడు తాను వేసిన కన్నమును దానిచేగలిగిన

లాభముగ నిరువురు తమవారు తెగిపోవుటయు తన్ను చంప వచ్చినప్పుడు వీలులేక పలాయన మయినదియు వివరించెను. చచ్చినవారికై నిట్టూర్చియైనను విడువక తప్పించుకొని వచ్చిన క్షేముని చాకచక్యమునకు తెలివికి మిక్కిలి సంతసించిరి. భోజనానంతరము రాత్రి [illegible] నిద్రించి రెండు ఝాములు దాటినవెనుక లేచి వారాయడకు దోచుకొనివచ్చిన ధనమును వస్తువులు నొకచోట కుప్పవోసి గుంపునపనిచేయు వారలకు వారివారి సమర్థతనుబట్టి పంచిపెట్టిరి. దాసును సోములును పంపకమున తమకు వచ్చినదానినిబట్టుకొని తామాదోపిడి యందు స్వాంతముగ మిగుల్చుకున్నదానినిజేర్చి తమవారిని చూచివచ్చుటకు యజమానిసెలవునుగొని పోయిరి. జట్టంతయు నాలుగునాళ్ళు వేడుకలతో కాలముగడిపి తెలివిగలకొందరిని సన్యాసివేషములతోను, బిచ్చగాండ్రవేషములతోను పోయి గ్రామములలోని సమాచారములను, పోలీసుల ప్రయత్నములను, భాగ్యవంతుల యిండ్లగుట్టును, దెలిసికొనిరమ్మని యజమాని నియమించి పంపెను. నాగన్న యను వాడింతలో మహాబలిపురమునగల ప్రసాదరాయునియింట చాల ధనము మూలుగుచున్నదని వింటిని. మనప్రయత్నము నెరవేరుచో లక్షలకొలది విత్తమాయింట దొరకగలదు. ప్రవేశమునకు వీలుతెలిసికొనగలిగినచో పోయి సులువుగదోచుకొని రావచ్చును. అందుకు తగిన మార్గమును తెలుపగలవారు మనకు గావలయును. ఆ యింటపనిచేయువారిని పట్టినచో కార్యము నెరవేరును. మగ

వారికన్న నాడువాండ్ర హృదయ మనస్సు చక్కగ తెలియసాధ్యమగును. దాసినైన తెన్నైనను జూచి మంచిమాటలు చెప్పి డబ్బాసపెట్టి లోంగదీయఁజూడుము. పడుచుదైనచో చీరరవికకొని యిచ్చి వస్తువులు చేయించి యిచ్చెదనని భ్రమపెట్టి తినుబడి వస్తువులు తెచ్చియిచ్చి నమ్మికచేసి వలపుమాటలచే కులికించి దానియింటనె బసయేర్పాటుచేసికొని కాసో యరకాసో చేతబెట్టి నమ్మికగ నాయింటికొట్టు దెలిసికొనుము. ముసలిదైనచో దానికనుమానము గలుగకుండ జాగ్రతపడుము. మాటలలో పట్టీయకుము. నీగుట్టు తెలియనీయకుము. వర్తకమునకై వచ్చిన వానివలె నటింపుము. కావలసినసంగతులను తెలిసికొనపాటు పడుము చాల మెలకువతో సంచరించి నేర్పుగ కార్యమును సాధించుకొనిరమ్ము. నీకు నేను బోధించవలసిన యవసరము లేదు కాని యెందుకైనను మంచిదని తెలుపుచుంటిని. రక్షకభటుల చర్యలను కనిపెట్టుచు యొకకన్ను వారిపైనుంచుము. పిలుతప్పినను రహస్యమును వెల్లడింపకుము. జాగ్రత! నేను చెప్పితినని మరువక, యెట్లునడచిన బాగుండునని తోచునో యా విధమునకు తగినయత్నము నడువజూడుము. కావలసిన ధనమును వెంటగొనిపొమ్ము. ప్రయాణమై పొమ్ము. నీచాకచక్య మిందు బయలుపడవలెను. ఇది సానుకూలముగ నెఱవేరిన నీక హాయిగ నేజోలికిపోక కాలము గడుపవచ్చును.

సాయంకాల సమయము. నాలుగు కానచ్చినది. ఇంటి యావరణలోని రసాలపాదపములు నూతనపల్లవములను తాల్చి ఱుంపు గులుకుచు నానందమును గూర్చుచున్నవి. శుక శారికా సముదయము వసంతశోభను వర్ణించి, మన్మథసామ్రాజ్య వైభవము నుద్రేకపూరితముగ వందిమాగధులకై వడి కైవారము సలిపి మనోరంజకము గావించుచున్నవి. మలయానిలుండు కుసుమసౌరభమును సంగ్రహించి దశదిశలను వెదజల్లుచు సంచారము సలుపుచుండెను. పూవులతో నిండిన వృక్షరాజములు నేత్రపర్వమును గావించుచున్నవి. వడ్లకుంచలపై ప్రాలి పిచ్చుకలు మేత మేయుచున్నవి. పండిన ఫలములను భుజించి పక్షిజాలము మృదుమధుర గానమును సలుపుచున్నది. గాదుల చెంతగల చెట్లపై విహరించు పావురములు గు[illegible]ంచుచు జతపిట్టలను వరుముచున్నవి. పూలచెట్లవెంగట సుకుమార శరీరులగు ముద్దియ లిద్దరు పూవులను గోయుచుండిరి. కమలావతి గులాబియంట్లను విడిచియున్న పూవుల నందుకొనుటకై మడిమల నెత్తి సాగి కోయుచున్నది. పైటచెంగును పట్టుకొనుచున్న ముండ్లను తప్పించుకొనుచు చెట్లచుట్టును దిరిగి కావలసినన్నిటిని కోసి యొడినింపుకొని యలసి మొగమునగ్రమ్మిన చిరుచెమటను నూలిచెంగటి కరుడెంచి గంగాళమునగల నీటితో గడిగికొని చెట్టు మొదటనున్న తిన్నెపై పూలగొడిని దులిపి చతికిలంబడి

నది. లీలావతి జాజులను గోసి, వకుళములనేరి, మందారములను చిదిమి, యొడినిండించుకొనివచ్చి కమలావతి యాసీనురాలై యున్న తిన్నెకడకువచ్చి పూవులనందు బోసి కమలకెదురుగ గూర్చున్నది. పూవులనన్నింటిని వారు సమముగ పంచుకొనిరి. లీలావతి యరటినారను గొనివచ్చి సన్నముగచీరి వకుళములను మాలగ గ్రుచ్చుచున్నది. కమలావతికది నచ్చలేదు. తనవంతు పువ్వుల నొడినిడుకొని దారముతో మాలను నిర్మించెదనని బయలుదేరి చనినది. లీలావతి గ్రుచ్చినదండను పూర్తిగావించి జాజులను రెండవదండగ గట్టుచున్నది. గులాబిపూవులను గుత్తిగ గట్టి జాజిదండకు నాయకముగ నుంచినది. దండలు రెండును చేతికి దగిలించుకొని లేచి నిలచినది. విజయుడు కమత గాండ్రచే పట్టించుకొనివచ్చిన ధాన్యము గాదియందు పోయించి నూతి వద్దకువచ్చి కాళ్లు చేతులు మొగము గడుగుకొని పైబట్టతో తుడుచుకొనుచు తనవంకకే చూచుచు నిలచియున్న లీలనుగని పొద్దుపోయినను లోనికిం జనక యిందే నిలచియుంటివేమి యని యడిగెను. అదివిని యామెద్దియు ముసిముసినగవు మోమును జెంగలింప మెల్లమెల్లన నాతని చెంగటకరిగి విజయా! యని తన మనమునగల యభిలాష నతనికిఁ దెలుపనెంచి సహజమగు సిగ్గు పెంపునఁ జెప్పజాలక మౌనమువహించి నిలచినది, విజయుడు పిలచిన సంగతిని దెలుపకయుండుటకు కారణమేమియాయని సంశయించి లీలా! చెప్పదలచినదేదియు నూరివేసి యూరకుంటి వేమి. భయపడవలదు. తెలుపుము. ప్రతాపునిగూర్చి వినియుం

టివా. నాకడ వచియింప నేలభయపడియెదవు. నిన్నదాని దాచక తెలుపుము.

లీలా — అదికాదు. నామనము నొకకోరిక విడువక పీడించుచున్నది. దానిని నీకు దెలుప సాహసము చాలకున్నది. తెలిపిన నిరాకరించెద వేమొ యను సందియముకూడ కలుగుచున్నది.

విజ — భయమేల తెలియంబలుకుము. న్యాయమైన సంగతియైనచో నేనేల నిరాకరించెదను. ఎందుకు నీకీ సందేహము కలిగినది. నాయందు నమ్మకములేదా?

లీలా — ఆడువాండ్రకు సిగ్గు సహజముగదా? అందుచే వెనుదీయుచున్నది నామనసు.

విజ — చల్లకై వచ్చి ముంతదాచిన ప్రయోజన ముండదనుసంగతి నీవెఱుంగనిదికాదు. చెప్పదలచినదేదియొ తెలియక నిరాకరించనని నాచే నొప్పించం జూచుచుంటివి. అందుచే నీవు చెప్పదలచినదానియందు విపరీతముండుననుకొనుటి కవకాశమిచ్చుచున్నది. నీతలంపునాకుం దెలుపకుండ నిరాకరించనని పలుకజాలను.

లీలా — వి...జ...య ఈదండ నీమెడయందు వేయవలెనని కోరుచుంటిని దానికి నీవనుమతింపవలయును.

విజ — శ్రమపడికూర్చిన దండ నితరుల కొసగనేల, నీయంతట నీవు మెడను ధరించుట మేలుగాదా.

లీలా — దండయొకటి యనుకొంటివిగాంబోలు రెండు

గలవు. అందొకటి నీకును రెండవది నాకునని నిర్మించియుంటిని.

విజ—నీవు నాకు దండవేయుటవలన కలుగు ప్రయోజనమేమి. నాచేతికిమ్ము నేను వేసికొందును.

లీలా—నీయంతట నీవుధరించుకొనుటకు గాని నాయంతట నేనుధరించుకొనుటకు గాని యీదండలు కూర్పబడి యుండలేదు. నేను నీమెడను నీవు నామెడను వేసికొనుటకై చేయఁబడినవి. నే నీవిషయమును జెలిపిన నిరాకరింతువని తెలిసియే యట్లుంటిని.

విజ—నీయుద్దేశము నాకిప్పుడు తేటతెల్లమయినది. మనమిరువుర మొకరినొకరు విదించికొనినట్లు దండలు వేసికొనవలెననుచుంటిని, అదియెట్లు నెరవేరును. దానివలన లాభమేమి.

లీలా—నీవనుమతించినచో నెరవేరగలదు. దానివలన గలుగు లాభమాజన్మాంతము సుఖముగ జీవించుటయె.

విజ—నే నొప్పుకొందు ననుకొందము. జయదేవమహాశయు డిష్టపడవలయును గదా అటయును కొనసాగుననుకొందము. ఒకరినాశ్రయించి బ్రతుకుచున్న నన్ను చేపట్టుటవలన నీముద్దుముచ్చటలెట్లు తీరగలవు. మంచిసంసారినిచూచి నిన్నొసంగవలయునను తలంపు యజమానికియున్నచో నన్నుపరిణయమాడ నతఁడొప్పుకొనునా? భాగ్యవంతుడు నిన్నుచేపట్టిన నీసౌఖ్యమునకు మేరయుండదు. ఈనీతలంపు సహేతుకమయినది కాదను నమ్మికచే నామనస్సు నీకోరిక నెరవేర్పనియ్యకొనుటలేదు.

లీలా—విజయా! నామాటవినుము. జయదేవునకట్టి తలంపున్నను నేననుమతింపనని తెలిపినచో బలవంతపు బ్రాహ్మణార్థముగ నన్నంటగట్ట ప్రయత్నించునంతటి విరసత్వమాయనకడ నున్నదందువా! నీయందాయనకసూయకలదా! సకల సద్గుణ సంపన్నుండవగు నిన్ను మించిన మంచివానిని దెచ్చి నాకు సమకూర్పగలండా! కల్ల! కల్ల!

విజ—యోగ్యుఁడగు ధనవంతుని వెదకి పెండ్లియాడుమనిన నాయనమాట జవదాట సాహసించెదవా! ఇంతకాలము నుండియు కడుపునఁగన్నవారికన్న నెక్కుడుగఁ జూచి యాదరించు పాలకతండ్రిమాట నిరసింపనెంచినచో లోకులేమందురు. నీకది భావ్యముగ కనిపించుచున్నదా? చాలు! చాలు! ఇప్పటి తలంపీలాగున కలిగినను నావలన కలుగగలదని నీవు తలంచుచుండుసుఖము దూరమైనచో నపుడు పరితాపమునకు పాలుగావలసివచ్చును. తొందరపడఁబోకుము. సావకాశముగ యోచించుకొనుము. ఇటువంటి కార్యములను చేయుటకు ముందు బాగుగ నాలోచింపవలసియుండును. లోకానుభవముచాలని బాలవగుటచే మూలము తెలియని కోరికకు పాలగుచుంటివని యెంచుకొనుము. నాకున్న స్థితియు, నావలనకలుగఁ బోవుసుఖమును, ముందు నిర్ధారణచేసికొమ్ము.

లీలా—నీసంగతి తెలియకకాని. నీస్థితిగతుల నెఱుంగక కాని, నిన్ను ప్రేమించియుండలేదు. నీగుణసంపత్తియు, నీరుజవర్తనమును, పిన్ననాటనుండియు తెలిసియున్నదాననగుటచే

నామనమున నీచెట్టబట్టి సుఖించు తరుణ మెప్పుడబ్బునాయని యువ్విళ్ళూరుచుందును. స్త్రీజనసహజమగు సిగ్గును దూరము గావించి కోరికను నీముందు వెల్లడింప పురికొల్పినదగు నానిష్కలంపు ప్రేమపరిభావమును గుర్తింపలేక నాయాశను నిరాశగఁ జేయఁబూనుచుంటివి. నీకది తగదు. ఏశృంగారవతికైనను నీమనమునర్పించి యుంటివేని తెలియబలుకుము. నిన్నప్పుడు నన్ను చేపట్టుమని కోరను. నీవు ప్రేమించిన యన్నులమిన్న నీపొందునకిష్యకొనినసరియె. లేకున్నచో నేఁబోయి యామానినీమణి నీయందు బద్ధానురాగయగునట్లుచేసి నీకు పరిణయము గావింపఁ బాటుపడియెదను. మునుమాటికి నమ్ముము. దాచకుము. అట్టిది లేనిచో యనవసరముగ నాయనురాగమును కాననట్లుగట్టకుము. ఆదరపూర్వకముగ కావలెనని కోరుచున్న లేమను విడనాడి, నీవెవ్వరిని ప్రేమించియుండనప్పుడు, మంచిదియో, చెడ్డదియో తెలియని మానవతిని చేపట్టనెంచు నీతలంపును నేనేమని తలంపవలయునో పాలుపోవుటలేదు. నాయంతట నేను పొగడుకొనుట తప్పగును. నీనిరసనము తెలుపఁజేయవలసివచ్చినది. గుణవంతురాలను గానా? రూపవంతురాలను గానా? నీయందలిలోపము గలదుగాన చేపట్టఁ దలంపులేదని నిరూపింపుము. నిన్ను పెండ్లియాడుటయో, యదిజరుగనినాడు జన్మాంతము కన్యగనేయుండి కాలము గడుపుటయో, తప్ప మూడవమాట తలపెట్టఁజాలను. ఇది నామనోనిశ్చయమని ప్రతిజ్ఞ చేయుచుంటిని వినుము.

విజ—నీసాహసము నన్నాశ్చర్యమున ముంచిచేయు

చున్నది. నీమనోబలము మెచ్చుకొనదగినదగును. నీకాసంబంధ ముపలన సుఖలోపమువాటిల్లునను సంశయము నన్ను పీడించు చున్నది. నీప్రతిజ్ఞ నాకొకశాపముగ పరిణమించి చుట్టుకొన నున్నది. దీనికై పూనుకొనుము మేలగునను తలంపు మనమున జనింపకున్నది. ధైర్యము జారిపోవుచున్నది. సమాధానమొసం గుటకు మాటలు తోచకున్నవి. నన్ను భయమనుభూతమావ హించి కలవరపెట్టుచున్నది. నాయునికి భీతిని యాపాదింపజేయు చున్నది. గుండెదడదడలాడుచున్నది. స్థిమితముగ మఱియొక సారి యోచించి చూడుమని మాత్రమునచింపగలిగితిని. నిందిం ప పాలుపడకుము. సాహసమువలదు పోయివచ్చెదనని మతి మాలిన వానివలె కదలిపోయెను.

లీలావతి విజయునకును తనకునుజరిగిన ప్రశ్నోత్తరముల నొకదానివెనుక నొకదానిని విమర్శనాపూర్వముగ చర్చించి చర్చించి, తనకోరికను విజయుడు నిరాకరించుటకాతఁడు చెప్పిన కారణములను తరచితరచి, యాతనిజంకునకుఁ గలకారణములు సహేతుకములైనవికావని స్థిరపరచుకొని, యేలనాతలంపును వెల్లడించి బేలనైతిని. "వనిత తనంతతానలచివచ్చిన చుల్కన గాదె యేరికిన్" యనుసామ్యము నాయెడ సార్థకమగునట్లు చేయసాహసించినాడు. ప్రేమను దెంపినాడు. నాప్రశ్నములకు సరియగు సమాధాన మొసంగబడలేదు. మనసన్యకాంత కర్పించె ననుకొనుట కవకాశములేదు. ఏటి కతఁడావిధానమున విము ఖత్వముగ ప్రసంగించినాడు. ఇంగిత మెఱుంగని మూఢుఁడా!

కాఁడను. వివేచనాపరుఁడౌను. ఎంత నిపుణతతో గ్రహింతమన్నను నాబుద్ధికాతని తలంపునఁగల భావము గోచరించుటలేదు. నిలువ నీడ లేనిబీదతనమున నేవిధముననీమెను పోషింపఁగలను. నిర్ధనుఁడనగు నన్ను వరించి యేమిసుఖమనుభవింప గలదనుకొనియుండనోపు నాయందేదియైన లోపమతఁడు కనిపెట్టెననుట కావిషయమును నే తెలిపెట్టినప్పుడు నాకువివరించి చూపకయుండునా? నేను తరచి యడిగినప్పుడు నిజమిదియని తెలుపుటకేల మొగమాటపడును. బీదలు సౌఖ్యపడలేరని యాతని భావమనుకొనియెదను లోకమున ధనికులేగాని బీదలు సుఖమనుభవించుచుండుటలేదా? బీదలకు సుఖమేకలుగదా! ఏమితలంపిది. పొరబడుచున్నాఁడు. నాతలంపు వినినాఁడు నేటికిగాకున్న రేపటికైనను సరియే యని పించలేకపోను. "కిసికించి తరస ఘ్రూర ము|జిలికించికటాక్షవీక్ష... ........." యను సామెత గలదుగదా! నాకోరిక న్యాయమైనది గాదనఁజాలడు. నాలోపములనుజూపి నిరసింపలేదు. యజమాని వినిన నిది తప్పుగాదనఁడు. మించిపోయినదిలేదు. తనవాదము తప్పని యతఁడే తెలిసికొని దారికి రాఁగలఁడను కొనుచు లోనికిఁ జనియెను.

విజయుఁడు రసోన్మాదమునకు వశమయినాఁడు. తలంపులతో తారితారి, యూహాప్రపంచమున నూగియూగి, మన్మథోద్రేకమున మైమరచి, బుద్ధిబలము మందగింప, కోరికపరంపరలు చెలరేగ, భావాంబరమున సంచారము సలిపిసలిపి నిలువదగిన యాధారముగానమి మనము తన్మయత్వమును పొందినది.

పరధ్యాన్నము బలసినది. పిలచిన పలుకగల జాగ్రతగూడ బహుశ లేదు. తల్లి భోజనమునకు రమ్మని పిలిచినది. వినిపించలేదు. చెంతకువచ్చి వీపుసదట్టినది. ఉలికిపడి వెఱ్ఱిచూపు చూచి యెందుకనెను. భోజనమక్కరలేదా! ప్రొద్దుపోయినది. సర్దుకొనవలెను. త్వరపడుమనినది. ప్రపంచముంబడి స్థిమితములేని మనసుతో వడ్డించినవి దెలియకనె భోజనముగావించి పడకటింటికి చేరి పక్కపై నొఱగినాడు. నిదురవచ్చుటలేదు. లేచి పచారుచేయుచు లీలపలికిన పలుకులను జ్ఞాపకమునకు దెచ్చుకొని నాయందెంత ప్రేమగలిగియున్నది. నిర్మలమై, కోమలమైన భావానురాగమును వెల్లడింపగనే వలదని వారించిన కఠినపు పలుకుల కామె హృదయమెంత పరితాపము నొందినదో తెలియవశముగాదు. నాకామెను చేపట్టుటలోగల యభిలాష మిక్కుటముగ గనుపించుటచే మాతరుణమున నట్లంటిని గాని యామెపై వలపులేకగాదు, నన్నామె పరిణయమాడునని వినిన జానుదేవుడును మారుబలుకుననుకొనను. అతండీమెను సంపన్నున కెవని కేనియు నొసగూర్పనెంచినట్లు కనంబడదు. ఆమెను చేపట్టిన సుఖమనుభవింపనగునుగాని యీముసలివాని ఘటము కాస్తయు గుటుక్కుమనినచో ప్రతాపుడు మాకుద్వాసము చెప్పకమానడు. నాడు మాగతి యెటుమారునో చెప్పలేను. నాతల్లి కతనియందు మిక్కుటమగు ప్రేమగలదు. అందులకతండు మమ్మాదరింపక మానడనుకొనవీలులేదు ధనవంతుల చిత్తములు చలచిత్తముతో నూగులాడుచుండును. సజ్జనుడుగాడు. తుంటరులతో సహవా

సము. దయయను పదమున కతని మనమున తావులేదు. ప్రాగు బోతుతనములవార్త లున్నదని వినవచ్చుచున్నది. బ్రతుకలేకపోము గాని పరిస్థితిమాత్ర మీవిధముననున్నది. నాయనవలన మా కుటుంబమునకు లేకపో లేదు. ప్రతాపుడీయాస్తి పాడుచేయక మిగిల్చిననాటిముచ్చట. అనురాగపూరితములైన లీలపలుకు లమృత ప్రాయములగనుండి యానందమును ముంచుచున్నవి. ఆమృదుమధుర వాక్కులలోనిసొంపు, భావము వెల్లడించుటలోని గంభీరము, కోరిక వివరించుచుపట్టునగల మార్దవము, స్వభావముతోగూడినసిగ్గు, ప్రేమతో మిళితమైనయపేక్ష, అవయవ శృంగారముతోగూడిన రూపము, ఉంగరములవలె చుట్టుకొని నొసలిపై గునిసియాడు ముంగురులు, ఆసక్తితోగూడిన చూపులు, కండ్లకుగట్టినట్లుండి మనమును గలంచుచున్నవి. ఓహో యామానినీమణినడవడి గుణగౌరవమునకు వన్నెపెట్టుచున్నది. తలంచుకొనిన కొలదిని మనోవేదనను పెంపుచేయుచునె యుండును చాలరాత్రిగడచిపోయిన సూచన గవాక్షమునుండి కనుపించు నక్షత్రములు తెలుపుచున్నవని పక్కపై నొరగి పొరలిపొరలి కలతనిదురలో లీల చెంగటికరుదెంచి కౌగలించినట్లు భావించి బయలు కవుగలించి రిచ్చవడిచూచి యామె లేమిచే నదికలయని తెలిసి నిట్టూర్పు విడచి కుదిరి నిదురంబోయెను.

## ౪

సుందరయ్య శ్యామలభర్త. ముసలివాడు. చిన్నతనమున గడేకారిగ తిరిగినవాడు. కుటుంబపోషణకు పాటుపడగలవయసు మళ్ళినది. జీవనాధారమునకు తమలపాకులు, చుట్టలు, బీడీలు, సిగరెట్లునమ్ము దుకాణముకలదు. వీరికి మోహినియను కుమార్తెగలదు. ఈమె తరుచు దుకాణముపై కూర్చుండి యమ్ముచుండును. ఈముగ్గురకును కాలము గడుపుకొనదగిన రాబడి దుకాణమువలనరాదు. సారాయము రహస్యముగ నమ్ముచుందురు. సుందరయ్యయింట జూదమాడుటకు తగిన యేర్పాటు గావించినాడు. శ్యామల సుందరయ్య చేసికొన్న పెండ్లముకాదు. ఈమె సంపాదనయందు చాల తెలివితేటలుగలది. తార్పుడు వ్యాపారమునందు నేర్పరి. కోడలవద్దకొని యత్తగారికమ్మగల చతుర. వీటివలననె వీరి కుటుంబపోషణము జరుగుచున్నది. ఈయింటికి పదుగురుచేరి పేకాటో, జూదమో యాడుచుందురు. వందలకొలది రూపాయలపై గెలుపోటములు జరుగుచుండును. రాత్రింబగళ్లు విరామములేకుండ యాటలాడుచుందురు. నిషాచేసెడివారుకూడి యాడునప్పుడు చేతులుకలిపి జుట్లు పట్టుకొనుటయు నప్పుడప్పుడు జరుగుచుండును. సుందరయ్య యట్టి సమయములయందు న్యాయాధికారియై తీర్పులు చెప్పుచుండును. సంవత్సరాదిపండుగ నాలుగురోజులున్నది. పేకాటమంచిజోరుగ జరుగుచున్నది. ఓడినవారు గుడ్డలను దులుపు

కొని పోవువారుకొందరు, గెలుపు సంపాదించుటకై తిరుగనాడను డబ్బుతెచ్చుటకు వెళ్ళువారు కొందరుగనుండిరి. మిగిలినవారితో క్రొత్తగవచ్చిన వారాడుచుండిరి. ప్యాకాట సామాన్యమయినదికాదు. ఇదియొక నిషా. దీనికి పాలుపడినవాడు విడివడలేడు. పెద్దమొత్తములు కాపుపెట్టి యాడు జట్టు పోగైనది. "దాడదిస్తాను" కొందరు. "తంకాపలాస కొందరు యాడుచుండిరి. రెండవయాట నాడువారిలో ప్రతాపుడు కలడు. ముందుగ రెండుమూడుపందెములు ప్రతాపునకు గెలుపువచ్చినవి. మంచిహుషారుగ నాడుచున్నాడు ప్రతాపుడు. కాపుపెట్టు సొమ్ము నూర్లలోపడినది. ప్రతాపు ఓడిపోవ మొదలుపెట్టినాడు. ముక్కపడుటలేదు. గెలిచినదిపోయినది. తెచ్చినది పోయినది. అప్పుచేసినాడు. అదియు దాటిపెట్టినది. కంగారువచ్చినది. పంతము హెచ్చినది. పెగ్గొకటి తగిలించినాడు. ఘాటయినచుట్ట కాల్చినాడు. ఒకటిరెండాటలలో నప్పుతీరిపోవలెనని పెద్దమొత్తమును కాపుపెట్టినాడు. రెండువందలు వచ్చినవి. నాలుగువందలుపెట్టి ముక్కలువేసినాడు. పోయినవి. భాగ్యవంతునికొడుకగుటచే యప్పుపుట్టుట కడ్డులేదు. గెలిచినవారు కావలసినసొమ్మడుగుట తడవుగ నప్పిచ్చుచుండిరి. ఓడిన కొలదిని పట్టుదలబలమయినది. పెద్దమొత్తము కాపుపెట్టి గెలిచినచో పుచ్చుకున్న యప్పుతీరునని యాడుచుండెను. నాలుగైదు గెలుపులువచ్చినవి. అప్పుతీరుటకు చాలినవికావు. వచ్చినదంతయు కాపుపెట్టినాడు. పోయినది. తుదకు రెండువేలు

బాకీపడినాడు. "డంకాపలాస్"—"కొంపకలాప్" యని యీ యాటకు పేరు. అందుకు సందేహములేని యాట. ఆసామెతకు తగినట్లప్పు చేయించినది. తీర్చుసాధన మట్లని యయ్యగారికి బెంగకలిగినది. తండ్రినడిగిన కోపపడును. అప్పిచ్చినవారు తేతెమ్మని పీకుచుండిరి. డబ్బువచ్చు సాధనములేదు. తండ్రినడుగ నిశ్చయించినాడు. దిగులు కలిగినది. ధిటముగ నుండుటకై మరికొంత సారాయమును త్రాగినాడు. తలకెక్కినది. మతి తప్పినది. చాపపై పరుండి నిదురించినాడు. శ్యామల యెట్టులైనను మోహినిని ప్రతాపునకు కూర్పవలెనను తలంపు. అందుకై సమయము చిక్కినప్పుడెల్లను ప్రతాపుని చెంగటకు మోహినిని పంపుచుండును. తప్పదాగిపడియుండుటచే కనిపెట్టుకొనియుండ కూతురును నియమించినది. తల్లి మోహినికి డబ్బుగలవాడు., యవ్వనుడు, రూపవంతుడు, రుచిమరిగిన విడువలేడు. టక్కుటమారములను చూపి వలలో వేసికొమ్ము, కావలసినంత డబ్బు లాగవచ్చునని బోధించినది. మోహినికి కూడ ప్రతాపునియందు మోహముకలిగినది. తల్లిమాటలందుకు దోహదము చేసినవి. ఎట్లైన నతనిపొంది తీరవలెననెడి కోర్కె బలమైనది. అందుచే తల్లినియమించుట తడవుగ తన మక్కువతీర్చుకొను తలంపు నూతగాగ మనసుద్రేకించి ప్రేరేపించుటచే, తన యవ్వనపురూపమున కాతడు కామించి, చేసెడి సపర్యకు ముదమంది, వలచి యేలుకొనుటకు వీలగు వడపున నాతని చెంగట సంచరించుచు, తల్లినేర్పిన వగలాడితనమును

బూపుడు, నప్పటప్పటి తపమేనాతనికి తాంబూలము, పలుకు గుబ్బల పొంకమునుగని యూరటుగాదులున్న కైపు చూపించి నవడి చుకొనుచు మన్మనగలుగున్న శోభావి మాటలాడుచు, ఇది గాచకములాడి నవ్వించుచు, మాతోని ముసుగుమారగొనుచుండెను. పడక గదిన్న వాని సువర్ణాంగముగ విసరుచుండి, చెవిస్ప్రుకుం నులిగుకరుగు నీళ్లును, దాహమునుదీర్చుటకు, నలుపులికేగినప్పుడు నోటికి నవ కనుపించకుండుటకు తాంబూలము నమలించినది. ఆట బోసి రేగాక ప్రతిదినము వచ్చు పరితాపము మాయమైపోయి ముచ్చటలాడుచు కాలముగడుపుట కలవాడాయెను. భాగ్యము కంటె చాలసంతోషదాయకము. పతి పలుకుబడి తాను పొందలవని నిశ్చయించుకొన్నది. కొండంతఆశ యూపుకొన్నది తల్లి బంగారమునుండి పొంగినది, మోహిని పరితాపుని పైన మనసు లాగినది. ఒకరోజుకోర్కెకొని లాంఛనము పాలికి చనువునకు తొలుపరిచినది. పలుపురుషులను నంగసంగించినది. పనుపునకు గుణ నది. సరసములను నొసంగినదిం సులభముగనడకలు గుట్టు యూర్యారమున కు వ్యంగి, పట్టరానితమకమునకు లోబడి, శృంగారదేవతలకు నొకళ్ల—, కౌగిలిసుఖమును కానుకజేయుచు, సుఖసౌందర్యమునకు లోనయిపోయినాడు ప్రాణాపుడు. మోహనీకోరికల దీర్చ సాగించినాడు, చీరలుమాకొ దిద్దుకొన్నది. ఉల్లాసముగ చెంతం జేర్చి ముద్దులముచ్చట తీర్చుచున్నాడు పరితాపుడు. నగల వాంఛను దెలిపి గొంతిలోజేరి మెడను పెనవేసి నస్సిము వక్షముస

జేర్చి యుదిమినది మోహిని. మోహనోద్రేకమున మన్మథ సామ్రాజ్యమున పట్టాభిషిక్తుడై నాడు ప్రతాపుడు. హాయి తారకమంటినది. మోహిని యలంకారశోభితయై యపర మోహినియైనది. ప్రతాపునికి నాటికి నాడు జూదమునగలిగిన నష్టమప్పాపాలు గావించినది. అప్పులవారిబాధ యధికమైనది. ఇంట సొమ్ము చేజిక్కుటలేదు. వెలుపలకు రావలెననినను వీలులేదు స్వేచ్ఛపోయినది. చేతసొమ్ముగనబడదు. యోచన యధికమయినది. తనతోడివారు కొందరు జతపడినారు. సంపాదనకు మార్గము వెదుక మొదలుపెట్టినారు. ఆలోచనాఫలితముగ తేలినది దోపిడి. దానికి తగినజట్టు కుదిర్చినారు. దాగుటకు ధనము దాచుటకు తగిన నెలవు వెతుక బయలుదేరినారు. పర్వతప్రాంతమునగల లోయలో యనుకూలమైన గుహను చూచి నివాసయోగ్యముగ బాగుచేసినారు. కావలసిన సాధనములను సమకూర్చుకొనిరి. గుఱ్ఱములను సంపాదించిరి. నౌకరులను నియమించిరి. అందరు టానులను గుదురుపరచిరి. దోపుడులు, కన్నములు ప్రారంభించిరి. వచ్చినధనము తమ ఖర్చులు పోను జూదమునకై చేసిన యప్పులను తీర్చివేసిరి. మోహినికి ప్రతాపుని విడచియుండుట కష్టముగనున్నది. అతనితో మీరెచ్చట నుందురో నేను వచ్చుటనేయుందును వెంటబెట్టుకొని పొండనినది. నీవందుండలేనని తెలిపినాడు. నీతోడిదే లోకమనినది, మే మొనరించుచున్న కార్యమునకు నీయునికి పనికిరాదని తెలిపినాడు. అపాయము తటస్థించును. తిండికూడదొరుకుట కష్టము

వస్తుండవలసివచ్చును. క్రూరమృగములు తిరుగుచోటు. నీవం దుండలేవు. నామాటవినుము. సుఖముగనుండు ప్రాణమునకు దుఃఖమును చేసికొని నేల తెచ్చిపెట్టికొందువు ఈపట్టువిడువుము ననేమిరా నేనురాక మాననన్నది. ఏమైననునరే నీతో కలసి యుండవలెనన్నది. ఈముచ్చటచెల్లింపుమన్నది. సరే ప్రయాణము కమ్మనెను. వెంటనే తయారైనది. బయలుదేరి యూరివెలుప లికి రమ్మను. అందునేను సిద్ధముగనుందునని వెడలిపోయి గుఱ్ఱ మును సిద్ధముచేసియుంచినాడు. మోహిని రాత్రి ఝాముస్నర రాత్రివేళ బయలుదేరిపోయి ప్రతాపుని గలసికొన్నది. వచ్చిన దానిని గుఱ్ఱముపై నెక్కించి తానుగూడ యెక్కి వేగముగ నడిపించుకొని యడవినిబడిపోయి గుహనుచేరిరి. జట్టునకు ప్రతా పుడు యజమాని. మోహిని ప్రతాపుని వలచివచ్చినదన్నగాండి పతమంత ప్రపుసిరి నరములపై పుండువంటిది. చేతకానియధికార ము చీవాట్లను మూలమైనది. తెచ్చిపెట్టుకొనంబోవు గౌరవము ముగ్గు దక్కనిది. గుహకు నూర్జహానైనది మోహిని. నాయకుడు మగడన్నబడాయి. పొంగిపాటు. దురుసుతనము ముదిరినవి. నాయకురాలితనము సాగించుచున్నది. జట్టుకు కష్ట ముగ లేకపోలేదు. భైరవునకు మోహినిపై భ్రాంతికలిగినది. భీమునకు దానియేలుబడివలన నసహ్యము కలిగినది. మోహి నికి భీమునిపై కోపము. జట్టుప్రభావము చక్కగ సాగుచున్నది. చాలధనము దోపుడివలన సంపాదించినారు. వేడుకలు, ప్యా కాట, విందులు, కులాసాగా యనుభవించుచుండిరి. ఏమూల

కష్టము పారునాయని యాజమాన్యము వారు బహుమానము చేసిరి. ఊళ్ళవెంటబడ భాగ్యవంతులయిండ్ల సమాచారము వేగు చెప్పు నవారికి నూటికి పది, చేయునటువంటి ప్రయత్నములను కొను చుండిరి. సమ్మెచేయుట మోసముచేయుట, కన్నము వేయుట, దారులు కొట్టుట, యిండ్లు దోచుకొనుట మొదలగు పనులయందు దారితీసినవారుగ తయారైరి. పట్టుబడినండు చాల ధనమును సంపాదించిరి. మానవత్వము నశించె. వేదనలకిప్పుడు కొంత వెళ్ళి పోవుచున్నది. న్యాయముగ సంపాదించు విధానములు సరిపోనట్లు సంపాదించిన ధనాదాయమునకు, తినుతిండిఖర్చులకు చెల్లుచు న్నది. ఏనాటికానాడు పరిగెడుపుప్రాణముపై బ్రతుకుట. దొంగలలోనుగు దోచుకొనుట, స్త్రీజలను బాధించుట, యిల్లుగాల్చుట బాహా టముగ జరుగుచున్నది. లోకము పరిస్థితి కట్టుబడి కట్టుబడక పోవుచున్నది. ప్రజలెక్కడచూచినను సినిమాలను రామాయణ గాథవలె చెప్పుకొనుచుండిరి. పోలీసుల సంఖ్య హెచ్చినది. అధికారుల గద్దింపులని గాలికిపోవుచున్నారు. పట్టుకొను ప్రయత్నమున శ్రమపడుచున్నారు.

జయదేవుఁడు ఫక్కుపువరాండా యందు పడకకుర్చీలో పరుండియుండెను. కొమార్తె కమల జనుదెంచి చెంతనున్న పీఠమున నాసీనురాలైనది. జనకునివంకఁ జూచి తండ్రీ! చల్లనిగాలి వీచుచున్నది. వింతవింతరంగుల పూలచెట్లు నవనవలాడు చిగురులతో యందములుగ నొప్పుచున్నవి. శకుంతసంతానము సంచారమును సలుపుచు, మనోహరములగు రుతములను జేయుచు వీనులకు విందుగొలుపుచున్నవి. వివిధములగు కుసుమములు వికసించి హాయిగొలుపు సువాసనలను వెదఁజల్లుచున్నవి. సమస్తమును చూడవేడుకగనుండి సంతోషమును గలిగింపఁజాలియుండినను నీవు శాంతిసుఖము ననుభవించుచున్నట్లు గనుపట్టుటలేదు. కారణము గనఁజాలకున్నను నీమనమున గల విచారము మొగమున తాండవించుచున్నది. మనకేలోపమునులేదు. గౌరవప్రపత్తులు తరతరములనుండి వచ్చుచున్నవి. పేరు ప్రఖ్యాతులుగల కుటుంబము మనయింటి కాశ్రయమునసంగారము. పండితులకు, దానధర్మములకు, బీదసాదలకు, నిరుపేదలకు, నాయనగారింటికి స్థానమై, యుపకారములకాలవాలమై, యలరారుచుండును. చదువుకొను బాలురెందరో నీవలన నాదరింపఁబడుచుందురు. సమస్తసౌఖ్యములు గలిగి యుదారుడవై యున్న నిన్ను సుఖమునకు దూరము గావించుచున్న విచారమేదియో పాలుపోవుటలేదు. మాజన

నిక్కె విచారించుచుంటివా! భగవంతునిచే చేయబడినపోయిన కెవరేమిచేయగలరు. అది జరిగి చాలకాలమైనది, విచారముం డకపోదు దిగమ్రింగవలెను కాని యిట్లుండుటన్యాయమా? నీకు ధైర్యముచెప్ప పాటుపడనవసరములేదు వయోవృద్ధువు. లోకా నుభవముకల వాడవు. నీకు తెలియనిదేమున్నది.

తల్లీ! నీకు నేమని వచియింపను. మా జనని గతించిన విచారము నాటికినాడు సన్నగిల్లుచునే యున్నది. నీవు వచించి నట్లు కుటుంబమునకు లోటేమియులేదు. అన్నియు బాగుగనె యున్నవి. కుటుంబమున కుత్తరవాదికావలసినవాడు సుతుండు. వాడు కులగౌరవము కాపాడదగినవాడుగనుండి, గుణముగ స వరించుచు సంతోషము గూర్చజాలినవాడుగ నుండవలెను. అప్పు డుగదా మేలుగనుండును. అది లేనినాడు తండ్రికి విచారము గాక సుఖమెట్లలవడును. నీయన్న ప్రతాపునకట్టి యోగ్యముగు నడవడి పట్టుపడలేదు. పెంకెతనమునకు పేరుపడినాడు. దుర్మా ర్గమునకు దాసుడయినాడు. ఇంటగలవారెవ్వరు నసూయ. నా యందు గౌరవభావములేదు. మంచిచెప్పిన గ్రహించు తెలివి గనబడదు. తనబాగు తనకుఁ దెలియదు. వివేకములేదు. విన యమెఱుఁగడు. సౌజన్యత గానరాదు. విజయునిచూడు ఆతె లివితేటలు. ఆనేర్పరితనము, ఆచాకచక్యము, చూడ ముద్దు గొలుపుచుండును. కన్నవారిని మిమ్ముభయులను రెండునేత్ర ములుగ భావించి కనులఁ గప్పుకొనుచుండును. నీసపర్యవలన మాయమ్మలేని లోపము నాకగుపించుటలేదు. మనచే పెంపఁ

బడుచున్న లీలయును గుణసంపత్తి కలదై నీకు నీడవలె సంచరిం చుచుండును. అది నాకానందదాయకమై నేత్రపర్వముగ నుండును. మన వ్యవసాయపుఁ బనుల నతిశ్రద్ధతో జూచుటయే గాక సకల కార్యములును సమయానుకూలముగ నెరవేర్చు చుండు విజయుని తోడ్పాటున కలరుచుందును. నిజమే; సులదీ పనుఁడు కాదగిన సుబ్బడుమాత్రము పట్టినంతగ నెమ్మూకైనాఁడు. పరువునకె మూడవలఁ బాడుచేయుచున్నాఁడు. తుంటరితనము, పంటూలు, తన్నులాటలు నాటికినాఁడు పెచ్చుపెరిగి యింటిపై నాయ్యచేసి పిహాస్గు ప్రజ్ఞ సంపాదించినాఁడు. అసహ్యించుకొనిన లక్ష్యముచేయఁడు మందలింపులను పాటిగఁజూడఁడు. చీవాట్లకుఁ జంకఁడు. పోకిరీలజత మానఁడు. అన్నియు తగవులాటలె. శిక్షిం పఁబోయిన చేతికందఁడు. తిండికైన నెప్పుడు వచ్చిపోవునో తెలియదు. విజయుని మాతయగు రాధ కాతనియం దాదరము మెండు. వానిపను లామెకు హితవుగనుండును. కోపపడినను, బెదరించినను, వానికండగనుండి వెనుక వేసికొనివచ్చును. పల్లెత్తు మాట యననీయదు. తల్లిలేనికతమునో, చిన్నప్పటినుండియు పెంచిన కారణముననో యభిమానము పెంపుననో యాతని పక్షమున నిలుచును. ఒక్కగాని యొక్కఁడు. నాకా వయసుమళ్లినది. వానికి యింటికి యజమానిగనుండి పనులను చూచుకొను వయసు వచ్చినది. ఏమిలాభము. మంచితన మెఱుఁగఁడు. వ్యవహారమును చక్కబెట్టుకొను నేర్పు సూన్యము. పాడుపనుల కలవాటుపడిన తుంటరి. ఇంటిపట్టున నుండఁడు. చిన్నతనమున

నాగడముగ పెరిగినను పెద్దవాఁడైన వెనుక బుద్ధి తెచ్చుకొనఁడా యనుకొంటిని. నాతలంపు తారుమారైనది. మంచిగ నడచుకొని బాగుపడఁజూడుమని యెంతచెప్పినను నాయోగ్యత వానికిపట్టు లేదు. నన్నెదిరించుటకుగాని ధిక్కరించుటకుగాని వెనుదీయఁడు. అనవసరపుఖర్చులను జేయుట కందివేసినచేయి. స్నేహితులతో వేడుకలుసలుపుటకు కావలసినధనమును మాటిమాటికి నే తమ్ముని పీడించుటకుకూడ నారంభించినాఁడు. విజయుఁడతిజాగ రూకతతో పనిచేయుటను జూచి మెచ్చఁడు. యాతని మాటలకు విసుగుసిరసనమును జూపును. లీలనుగాని నిన్నుగాని సాదర భావమున జూచుట గానఁబడదు. కినుతగాంభ్రతోనైనను తిన్నగ మాటలాడఁడు. పెద్దలచెంతఁ జేరఁడు. తన్ను వేయివిధముల జూచుచుండు రాక్షసైనను కసిరికొట్టుచుండును. వీనికి సంసారపు బాధ్యత గలుగుటెట్టులనియు, కులగౌరవము నిలుపబెట్టునా యనియు, సంపదను కాపాడగలఁడాయనియు, నామనమునయు మీతలంపుల చీకాకుపడుచుండును. నా యానందము వీని మూలమున యడుగంటెనది. సౌఖ్యము సాగరమున కూలినది. ముందుగతి యేమియగునోయను యోచనములో మతి మందగించిపోయినది, ఈవిచారము నన్ను చితలకు పాలుపరచుటయె గాక యీలోకమునుగూడ వీడునట్లొనర్చగలదని చెప్పగలను. ఏమిచేయుదును. ఎట్లు వానిని మంచిమార్గమునకు త్రిప్పనగును. కులము కూలిపోవలసినదేనా ? గౌరవము గంగపాలు గావలసినదేనా. దీనినుద్ధరించుమార్గము లేదా యని యోచనపరంపర

లకు నిలయమైన నామనమున కూఁరట యేలోకమునుండి వచ్చెను. తల్లీ! నా బ్రతుగధోగతి బాలైనది. పోనిమ్ము పెండ్లి చేసిన సుపురుషుని ననుకొందమన్న తిన్నగ జూడకపోయినచో వచ్చిన నెలతి నెత్తిని నిప్పులుపోయునేమో. అదియొకపాపము. ఆయుసురు నాకు చుట్టుకొనునను బెంగ. వీనితో పాట్లు బడుట గాక వచ్చిన దాని విచారమును జూడలేక కడుపు తరగుకొని పోవును. నిన్నొకయింటిదానిని చేసిన బాగుండును. నాబెంగ కొంతలో కొంత తీరగలదు. లీలనుగూడ వీలుగల సంబంధమును చూచి ముడిపెట్టవలయును. ఈ రెండును సవ్యముగ జరిగిపోయినచో, విజయుని సంగతంత ప్రయాసకరమైనది కాదు. సుగుణవంతుడు. అతని వర్తన మెఱిఁగిన వాఁడాతనికి పిల్లనియ్య సంకోచింపరు. ఆడుబిడ్డల పెండ్లి తొందరపడిచేయుటకు వలనుపడదు నాకంఠమున నూపిరి యుండగనె తగిన సంబంధముచూచి చేయవలెను. రామపుర జమీందారుని పుత్రుఁడు మంచివాడని వినుచున్నాను. వారికె నెమ్మదిగ కబురంపిచూచెదను. అది నీకు నిశ్చయపడినచో వారి దివాణమున పనిచేయువారలలో మంచి వానిని చూచి లీలనుగూడ నివ్వవచ్చును. మీరుభయులు జంటబాయకయుండు నవకాశ మేర్పడును. దానికై నేడే తగిన ప్రయత్నము సలిపెదను. ప్రతాపుడు కలడు నాకేల నాశ్రమ యనుకొనుటకు గాని యుపేక్షచేయుటకుగాని వీలులేదు. మంచి చెడ్డ లెరుగని నరపశువు. నాలుమూలముఁ దెలియని సన్యాసి. వాడివలన మంచికార్యము లేవియు సమకూడఁజాలవని ఘంటా

పదముగఁ జెప్పగలను. సాధ్యమైనంతవేగముగ మీరాకకును ప్రయత్నము చేసితీరెదను. ఆలస్యము కూడదని పలుకుచుండ, టపాలబంట్రోతు చనుదెంచి యాంధ్రపత్రికయును వారపత్రికను తెచ్చియిచ్చెను. జయదేవుఁడు దానిని విప్పి చదువుచు దోపిడీ దొంగలనాయకుఁడను మకుటముతోనున్న వ్యాసమును చూచి కమలా! మనమరియాద నేటితో మంటఁగలసినది. కీర్తి గంగపాలైనది. చూడుమని పత్రికను కమల కొసఁగి లేచి కూర్చుని రెండుచేతులతో తలనదిమికొనెను. పత్రికను కమల యందుకొనుచునే పెద్దయక్షరములతో ముద్రింపఁబడిన యా వ్యాసమును చదువ నుపక్రమించినది. అందిట్లున్నది. " పేరు కీర్తులకు నిలయమై, గౌరవమున కాలవాలమై, సంపదలతో తులఁదూగు జయదేవ మహాశయుని యేకపుత్రుఁడు ప్రతాపుఁడు కొందరు ధూర్తులను జట్టుగఁ జేర్చుకొని కన్నములు, దోపుడులు, మొదలగు క్రూరకార్యముల నొనరించుచు పలువురను మార్గమునబోవునెడ వారిపైఁబడి దోచుకొని పరారియగుచున్నాడు. పోలీసులకు పట్టుపడుట లేదు. పోలీసులు నానావిధములై మంచి ప్రయత్నమును సలిపి పట్టుకొననున్నారు. నేఁడో రేపో జయదేవునియింట నాతనితనయుఁడు దాగియుండెనేమోయని సోదాచూచుటకును తనయుని సహావారమును దెలుపమని యాతని జనకుని యడుగుటకును సిద్ధముగనుండిరని తెలియుచున్నది. ప్రతాపుని యాలజడివలన ధనము గోలుపోయినవారును బాధలకు లోనైనవారును, ప్రభుత్వమువారికి తమ సొత్తెంత

పోయినది నేనేవస్తువులు పోయినవని నివేదించుకొని యుండిరి. అత డెందుండునదియు తెలియబరచినవారికి, పట్టియివ్వగలిగిన వారికి ప్రభుత్వమువారు తగిన బహుమతి చేయుదురు. పట్టి యిచ్చెదమని వచ్చినవారికి రక్షకభటులసాయము కావలసినచో కొంతమందిని వెంటనంపెదరని యుద్ఘోషించిరి. ధైర్యవంతులగు దయార్ద్రహృదయులు కష్టమని జంకక, మన కేమని నిరుత్సాహ మును పూనక, ప్రభుత్వ బహుమతిని పొందుటకును, ప్రజల బాధలను బాపుటకును పాలుపడి యతనిని పట్టియిచ్చి తమ ప్రజ్ఞను లోకమునకు వెల్లడిచేయ పాటుపడ గోరుచున్నాము. భగవంతుడు వారిని రక్షించునుగాక.

స్వకీయ విలేఖరి.

అని చదివి ముగించిన విని నెత్తిమొత్తుకొని కమలా! నేనేమని జీవింపను. వీధిలోని కెట్లుబోవుదును. నలుగురిమొగము నెట్లు చూడగలను. ఈయపయశము నెట్లు భరింపజాలుదును. ఎంత గౌరవముగ బ్రతికితిని. నీకు మంచిసంబంధ మెట్లుతేగలను. ప్రతి గ్రామమున నీసమాచారము వెల్లడియై యపవాదమల్లుకొని పోవునే. ఏమిగతి. ఇన్నినాళ్ళును పరువుగ బ్రతికి యింటివెనుక చచ్చెనన్నట్లు నాకీవార్ధక్యమున నీవాదేలనెత్తిని బడవలయును. చెట్టు చెడుకాలమునకు కుక్కమూతి పిందెలు బయలుదేరునట్లు వీనితో యీకుటుంబ మంతమొందుటకు గాబోలు నాకడు పున పీతుంటరి పుత్రుడుగ జనించినాడు. లేకున్న వీనికీదుర్బుద్ధు లేలకలుగ వలయును. అయినింటబుట్టి యప్రయోజకపువనులకు

పాలుబడుట దురంతమునకు పుట్టినబుద్ధిగాని వేరేమియగును. తల్లీ! నేనిక బ్రతుకఁజాలను ఈనింద భరింపఁజాలను. వినఁజాలను. వినఁజాలను. అయ్యో! నిన్నేమిచేయను. ఎవరికప్పగించిపోదును. తల్లిలేనిలోటు తలముక్కలై యుండ నేనుకూడ నన్యాయముచేసి పోయినచో నేమగుదువు. ఎట్లు జీవించెదవు. నీమాట తలంచుకొనిన నాగుండె బ్రద్దలగుచున్నది. బ్రతుకలేను, నిన్నువిడిచిపోలేను. నాయవస్థ వెనుకకుపోయిన నుయ్యి, ముందునకుపోయిన గొయ్యి వలెనున్నది. హా! దైవమా! నన్నేమిచేయనుంటివి. ఇంకను పరీక్షకులోఁబరచి నెతలముంచి యన్నో గతిపాలుచేయనుంటివా. తాళజాల! తాళజాల! రక్షింపుము! రక్షింపుము!

## ౯

విజయునకు లీలకోరికను దీర్చుపట్లను తలంపు తలసు న్కలుగ నున్నది. చిత్తమునకు చింత, బుద్ధికి పరాకు, మనసునకు మక్కువ బలవత్తరములయినవి. తలంపులలో నత్తుకొని, మాపులలో నిలచి, భావంబును చూరగొని బయల గనుపించుచున్నది. యామెరూపము విజయునకు ప్రతివస్తువును లీల యవయవములవలె దోచగడంగినవి. మనసేయవస్థలోనున్నది యతఁడెఱుఁగడు. అంతలో సంతోషము. అంతలో విషాదము. కార్య

క్రమముగ సాగించుచుండెనే కాని యెల్ల కావించుచున్నది యాతనికి విశదమగుట లేదు. కాళ్ళు నడచినట్లు పోవుట, చేతు లాసరించినట్లు చేయుట, ఏమి చేయుచున్నది, యెందుకు చేయుచున్నది. గుర్తు లేదు. మెలకువలో నిద్ర. జాగ్రత్తలో స్వప్నము. జీవితమునకొక వింతమార్పు. అడిగినదానికి సమాధానముగ మనుగాని సహేతుకముగ నున్నదియు లేనిదియు నాతనికి దెలియదు. లీల తన యెడను దండ చేయుచున్న పలుకే వాలకము నకు మూలమైనది. దండ చేతనిడుకొని పూలచెట్ల నడుమ విహరించు లీలలను పరధ్యాన్నముగ వచ్చి యథార్థముగ తారసించినాడు విజయుడు. ఒడలు ఝల్లుమన్నది. శరీరము గగుర్పొడచినది. నిలచిపోయినాడు.

లీలా—విజయా! నేటికైనను నీయభిప్రాయము మారినదా? యథాపూర్వముగనే యున్నదా? నన్ను వగలపాలు గావించుచుంటివి తగునా? కోరి వరించినవలపు నీకు కోమలిప్రేమను నిరసించి దూరము గావించుచుంటివి. మున్ను విచారము పాలు గావలసివచ్చెను. నీవు గతి లోతుగ నాలోచించిచూడుము. చెప్పిన చాదస్తము. వినిన వెఱ్ఱిగ నాడెదవు. ముందు వెనుక లాలోచింపక నామనసు నాడు నీకు వెల్లడించియున్నదానవని తలపకుము. నీగుణములు మనమునకును, రూపము కండ్లకును, సౌజన్యతి భావమునకును, నచ్చికగ నుండుటచే యభిలాష పొడమి, యనురాగము పెంపొంది, నీపొందున కనుమతింపఁ జేయ వరింపనెంచితినిగాని, మోహాజనితోన్మాదంబున గామించి

నన్ను చేపట్టుమని నిన్ను వేడినదానను గాను? నాకంటె నీకు కూర్చువారుగాని, మక్కువపడువారుగాని కానరారు. నీవెరా మోకాలడ్డుచుంటివి. మగవాడు వలచినదానికన్న మగువ వలచినవో సౌఖ్యమపారము సుమీ! ఘనమున కాసించెడి వలపు, రూపమునకు జోకజెందు సంపద్యము, మెలగి మెలగుం గని మానిని మక్కువ, ఎట్టిపో ననుసరిణామియైనవో యూహిం చుకొనుము. నివిధమయిన యనురాగమును డాగనుంచి యేమియునాటకట్టుకొని నటించితివి. నాయంతట నేను గోరుటచేత గదా నిరసించుచుంటివి. నీవే నన్ను ప్రేమించి నా సమ్మతమును దెలిపినపుడు నేను నిరాకరించినచో యంతనలనగలుగు నా సాహసము నీకు చక్కగా బోధపడియుండును. ఆడుదానికొరక దీర్చుట [illegible] నమ్మము.

విజ——[illegible]లా! నీహృదయమున నింత మహత్తరమైన ప్రేమనిధి దాగియున్నదని కలనైనను దలియనైతిని. నీవాచామృత మాధుర్యమునుగ్రోలి నా జన్మ ధన్యతను గాంచినది. అనురాగపూరిత వాగ్జాలము నా సందేహారాహిత్యమును గావించినది. మోడిమానినని భావించబోకుము. నీయందను రాగము లేకకాని, దుర్గుణములను గనిపెట్టియుండుటచేగాని, వికారరూపవని కాని చేపట్ట నిరసించుట లేదు. నా నిరాధారిత పరిస్థితి సందిగ్ధభావమును సమకూర్చి విరసంపుభాషణములకు పాలుగావించినది. అట్టిభావము నీమనమున నాడమినచో నీవు మాత్రము నేను వలచినంతమాత్రమున నియ్యకొనసాహసించె

దనేమొ యోచించి పలుకుము. నీగానసదృశమగు నామనం గెపుడు నీయుపలాలితవాక్యములకులోనై, బ్రతుకలేకపోవును భావనచే మృదువై, చేపట్టుసుఖింపఁగావనగిలదను నాశచే నవనీతమై కరుగుచున్నది. కాంతాకనకంబులపట్ల మగవాఁడెనఁడు మనసుపడకుండ నుండవలెను. నీవినోదవాక్కు, నీయాత్మగౌరవము, నీసౌజన్యత, నీమృదుభాషణములు, నీనేర్పరితనము, నెసనిమానసము నలరింపఁజేయుఁగాలపు నీకోరిక కాటంకము గల్పించి జాలముచేసి మనమున కాయాసమును గూర్చిన నానేరమును నీవు క్షమింపదగినదనుటకు సందియములేదు. నిన్నుచేపట్టి సుఖింపవలెననెడి యాశ యప్పటప్పుడు గలుగుచుండెడిది. దానిని నేను దురాశగ భావించి దూరము గావించుకొనుచుండెను. బాహ్యబలసంతోషమున కిష్టుఁడను లొంగలేదుకాని, నీప్రేమానుబంధమునకు నేను చిక్కి దానికే దాసానుదాసుడను కావలసివచ్చుచున్నది. నిన్ను ముందుకోరినప్పుడేల వలదంటినో యిప్పుడేల యొప్పుకొనుచుంటినో బోధపడుటలేదు. మోహాంధకారమునకు పట్టుబడితినేమొ. ఈవిషయము నీవు నాముందు వివరించిననాటనుండి యీ రసోన్మాదము నన్ను వహించినదని తెలియగలిగితిని. ఇప్పటికిని యీకార్యము సకొడ బడవలయునా నిరాకరించవలయునా యను సంశయము మాత్రము నన్ను విడువలేదు. అనురాగము బలపడినది. ప్రేమ మిక్కుటమయినది. నీకోరికకడ్డుచెప్పవలదని భావము బలవంత పెట్టుచున్నది. మనసిచ్చగించుచున్నది. దానినాపగల బలము

నన్నుగిల్లినది. నీచేతను నటించినదానికి నవీనమైనదిగాని సుఖ
మేదియో నన్నావరించినది. నీతలంపునకు కల స్వప్నము తలపెట్టను
మని నిరోధించుచున్నది.

ఈపలుకులు విజయుని నోటినుండి వెలువడుట తోడ
నుగ లీలను నేల స్వాంకరించినది. గుండె దడదడలాడినది.
మనసున నేదియో మార్పుకలిగినది. మొగము పైకెత్తలేకపో
యినది. తలంపు ముందునకు రాకపోయినది. ఆలస్యముచేసిన మించి
పోవునని హృదయము ప్రబోధించె. విజయుని కంఠము నలంకరింప
జేయుతలంపునం గూర్చిన పూలమాలిక పెంకెను చేతులలోనుం
చుకొని జాలముచేయుచుండెనేల. అందముజని దండను వేసి
యూరకని దండను వేస్తిమని ప్రబోధించుచున్నట్లు భావమున
నొకయూహ స్ఫురించెను. వెనువెంటనే యూహను మృదుహస్త
ములు రెండును మెల్లన విజయుని కంఠమునకు సాగి మా
లను కోరికనీర గళమున నలంకరించుచుండెనుగి విజయుని హస్త
ములు లీల కంఠమును దేహమును పెనవేసి కొనినవి. ఆలింగన
సుఖమున నుభయుల మానసములు నానందపారవశ్యము నొంద్ర
యత్నించినవి. వారారీతి నెంతకాలమును గడపిరో వా
రెరుగరు, పరిచారకులు వచ్చుచుండెను. అతని
పదధ్వని వారికి మెలకువను కలిగించినది. లీల విజయుని కంఠము
ను విడిచి విజయుని కౌగిలింతను తప్పించుకొని యెడగ దొలగి
నిలచినది. ప్రతాపుడు వారు నిలచినయెడ కరుదెంచి విజయుని
వంకకు తీక్ష్ణమగు దృష్టులను బరపి యేమి లీలతో నేకాంత

మాడుచుంటివిగా. ఎవరినీకాపాడగరు. తలకుమిగిలిన పనులను తలపెట్టుచుంటివే. పోపొమ్ము. జాగ్రత! ఇకముందిట్టిపను లొన రింప జూచితివేని నిన్నింటనుండి తరిమివేయుదును. నీతల్లి మంచి తనమున నీసారికి క్షమించితిని. పోతరించి ఘాతలు సలుపువాడ వై యుండదగవు. లీలా! నేటిక వీనితో ప్రసంగించుచుంటివి. వీడు మాకమతగాడు. వీనితోనేమి. నిన్నల్లారుముద్దుగ ప్రేమిం చికాపాడించి చేపట్టనుంటిని. నాకు రాణివికాదగిన నీవు విజయుని వంటి నీచునితో కలసిమెలసియుండుట తగదు. నాసంపదకంత కును నిన్నధికారురాలనుగ జేయుదును. ఉభయులమును ప్రేమ రాజ్యమునకు పట్టముగట్టుకొని సౌఖ్యపరంపరలలో మునిగి తేలుదము. మనకు లోపమేమిగలదు. ఔనని తలయూపుము.

లీలా — అయ్యా! నీవు జయదేవునికుమారుడవు. నేన నాథబాలికను. మాతండ్రిగారు సంపన్నులు. తగిన భాగ్యవం తులబిడ్డనుచూచి వివాహము చేయగలరు. నాయింటిదానిని చేప ట్టజూచుట మాతండ్రిగారి కయిష్టముగ నుండును. మాకు వానివలన కష్టమును తలవంపును గలుగును. ఈయెడ మాకు గలిగినకోరిక న్యాయమయినదిగ గనుపట్టుటలేదు. నన్ను పరిణ యమాడక కోరికదీర్చుకొనుట కొకయాటవస్తువుగ నుపయోగ పరచుకొనవచ్చునని భావించుచుండినచో యట్టిస్వేచ్ఛపుని కెంత మాత్రమును పాలుపడుదానను గానని నమ్ముడు.

ప్రతా — లీలా! యేమినాపొందు నీకంత నీచముగ గను పట్టుచున్నదిగా! గతిలేక నాయింటజేరి జీవించుచు నావాంఛ

దీర్చుటయనిన నీకు కష్టముగ దోచుచున్నదిగా! మక్కువంతో వేడుకొనుచున్న నన్ను నిరసించుటకు నీకెంతటి ధైర్యము కలిగినది. నాతలంపును నెరవేర్పఁజాలనిచో నీవెట్లు భీష్మించుకొని యుండగలవో చూచెదనులే. ఏమి నీసాహసము. నీపెంకెతనమును వదిలించలేకపోయినచో నేను ప్రతాపుఁడనే కాను. ఈపేరు పెట్టి నన్ను పిలువకు.

లీలా—మీరు దురంతమునకు పూనుకొనుట తగదు. మీయింటఁ జీవించుచున్నంతమాత్రమున నీచపుపనికి కాలాయపరచి, మానము మంటగలపి యధోగతి పాలుజేయజూచుట న్యాయమగునా? మీరు నన్నింపుడుకత్తెగఁ జేయఁజూచుచుంటిరిగాని పరిణయమాడనిశ్చయించినను మీపొందునకు నేనొప్పుకొనఁబోనని నమ్ముఁడు. భాగ్యవంతుఁడను నాకేమిలోటు. నాకంటెను మంచివానిని పరిణయమాడగలదానని యనవచ్చెదరేమొ. మనసు కుదిరినచో గలిగెడియనురాగము కోటీశ్వరుఁడు ప్రార్థించినను గలుగఁబోదు. నామనసు మీపొందున కెయ్యెడ నభిలషించుటలేదు. కొయ్యబొమ్మను చేపట్టిన గలుగఁబోవు సుఖమె నను బెండ్లియాడినను సమకూరును. అంతమాత్రమునకు మీరు నన్ను బలవంతముచేయుట, నేను నిరసించుట, పరులువిని నవ్వుట, మీసుఖము దూరమగుట, మీకు విచారము కలుగుట, తటస్థమగును. అనురాగములేనిపొందు దడవిని గాయు వెన్నెలవంటిది. వాసనలేనిపువ్వు ధరింపయోగ్యముగానట్లు మగువకు మనసులేనిమగడు సౌఖ్యమునకు దూరుఁడు

బలవంతమున పొందగోరినను నెత్తినిబడి నిందపాలుగావలసు. దానివలన గూడినచ్చునదిలేదు.

పద్మిత్రా—లీలా! ఎన్నినీతులు నేర్చితివి. ఎంతటిదాన వైతివి. ఇంత తెలివిదేటలుగల నిన్ను, నామనమున కాహ్లాదము నొసగనిన్ను, విడువజాలను. నీకనురాగములేకున్న నాకేమికొరత. నాకు నీపై నంతటిమోహము జనించియున్నది. కోరినకోరిక కొనసాగించుకొనుట పురుషలక్షణము. నీసొగసులకుజంకి నానం తోషమున కాటంకము గలిగించుకొనంబోను. నీనీతులు సత్వ హీనునను సమాధానముగ నుండును. నావంటివానికి సరిపడవు. అనుభవింపందగిన ఫలము దనసామర్థ్యమున నిరుత్సాహ పడ రాదు. సామర్థ్యుల నాదరించి యనుభవింపగలవాడే మగవాడు, నీవనుమతించిననరిసరి. అనుమతింపవేని బలవంత మున నైనను నిన్ను గనయుకమానను వృథాయాసమున కేల పాలుపడియెదవు. ననుంగూడి సుఖింపంజూడుము.

లీలా—చెల్లుబడికలమగవాడవని, చెడ్డపనికి పూను కొని, బలవంతమున, నొకమానవతి జీవితమునకు, కళంకము నాపాదింపజేయుట, మీవంటి గృహస్థులకు ధర్మముకాదు. నన్ను మీచెలియలుగా భావించి కాపాడంజూడుము. వలదని వేడుకొనుచుంటిని. పాడిగాదని విన్నవించుకొనుచుంటిని. బ్రతి మాలాడుచున్న నాబ్రతుకు భగ్నము గావింపవలదు. అన్యాయ కార్యము లొనరించువారి యాయువు క్షీణించునని పెద్దలు

పలుకుదురు. వృద్ధిలోనికి రానీకసువారి కబలలను నుసుగుపెట్టుట కూడనిపనియని యెన్నవిచేయుచుంటిని. నావినయపూర్వకప్రార్థనము నాలకించి దురితమునకు పాలుపడక, నాకుదుపునురక్షించి మీమర్యాదను కాపాడుకొనుడు. నేనిము మనసలరాదు. వేళ యతిక్రమించినది పోవలెను.

ప్రతా—మాటలచే మోసపుచ్చి చల్లచల్లగ నిందుండి దాటిపోనెంచుచుంటివి. నీవాకచక్యమునకు, మాటకారితనమునకు మెచ్చుకొనవచ్చును. నిన్ను పోనిచ్చినచో నామనోవేదన హెచ్చును. కామజనితోన్మాదమున కౌగిటంజేర్చి, యధరామృతపానమును జేసి, కేళీవినోదముసందేలి యానందసాగరమున నోలలాడగోరు నావాంఛను దీర్చుకొనుటకు బలవంతము జేసినగాని నీయంతట నీవియ్యకొని తీర్పజూడకున్నావు. నీజాలమునకిక తాళి యుండజాలనని పట్టుకొను నుద్దేశముతో చేతులుచాచుకొని యాకోమలిపైకరుగ చనెను. అదిగని యామె యిందుండిన మరియాపదకు భయముగానాటిల్లునను నుండదని చర చర గృహమువంక కేగసాగినది. ప్రతాపుడు నామె వెంటబడి తరుమసాగినాడు. చేతికందకుండ పరుగెత్తుచున్నది. లీలాప్రతాపుల సంభాషణమువినుచున్న విజయుడు, ప్రతాపుని దుర్నయము నెఱింగినవాడగుటను, లీల నీపాపాత్మునుండి తప్పించుటకు తగినమార్గమును యోచించి, వెంటనే కమలయున్న యెడకుం జని, ప్రతాపుడు లీలనవమానపరచుటకు బలాత్కరించుచుండెనని తెలిపి, యామెను వెంటబెట్టుకొని, వారుమాటలాడుచున్న వం

కకు బయలుదేరి వచ్చుచుండెను. ప్రతాపునిచే తరుమబడు చున్న లీల, తనకెదురుగా వచ్చుచున్న కమలను గాంచుటచే గలిగిన ధైర్యమున వెనుకకు దిరిగి ప్రతాపుని నిలువుమని గద్దించినది. కాని యాతడాగలేదు. లీలను పట్టుకొని దగ్గరకు లాగి కౌగలించుకొనకుండెను. కమల యుభయులమధ్యకుంజని యన్నపట్టు విడిపించి, యిదియేమిదుండగము. లీలనీవిధమున బాధింపదగునా? నీవైఖరిచూడ నసహ్యముగ నున్నది. ఇంతటి దురంతమునకు పాలుపడుట మరియాదగాదు. జనులువిని సహింపరు. మంచిచెడ్డలక్కరలేదా? ఏమిపనియిది.

ప్రతా—కమలా! దీనికె నాహృదయపూర్వకమైన పొందు పనికిరాదట. ధనవంతుడనను లక్ష్యములేదట. దానికంటెకే నలుసువలె గనుపించుచుంటినిగావలయు. దీనికెంతయాగడ మేలకలుగవలయును. మనయింటజేరి బ్రతుకుచున్నానను విశ్వాసమైనను లేదు. నాయందు నేరములనెంచి, నీతిగరపు చున్నది. నాచెట్టబట్టిన గౌరవలోపము గల్గునట. పెండ్లియాడ నెంచిన నొప్పుకొనదట. వయసునకా, రూపమునకా, ధనమున కాలోపము, ఎందుకు నన్ను నిరసించుట. నావంటిభర్త నెట్లు సంపాదింపగలదు అది వలదన్నంతమాత్రమున చచ్చినట్లుండ వలసినదేనా. నాకోరిక నెరవేరవలయును. నీవైనను బోధపరచి నాకనురక్తురాలిని జేయజూడుము.

**కమ**—నీయందనురాగములేనికాంతను చేపట్టి యేమి భాగ్యము బాపుకొందు ననుకొంటివి. ధనవంతుడవు కావ

చ్చును.. రూపవంతుడవు కావచ్చును, నింతమాత్రముచే నీయం దనురాగము జనించుననుకొంటివా. ఇవన్నియు లేకపోయినను ప్రేమజనింపవచ్చును. నీపై నామెకిష్టములేదు. నీకిష్టములేనిపనిని జేయుమని నియోగించినచో చేయుదువా? లీలమనసు నీయం దత్తుకొనలేదు. అది యామె తప్పుగాదు. బలవంతమున ప్రేమ జనింపఁ జేయఁగలవా? ప్రేమ సహజముగ గలిగినప్పుడే యానందము కలుగఁగలదు. తెచ్చిపెట్టుకొనినదానివలన నుపయోగ మేమి? తాత్కాలికముగా నించుక సౌఖ్యమువచ్చినను, మనఃప్రీతి కలిగింపఁజాలదు. దౌర్జన్యమున నామెను పొందఁజూచు చుంటివి. దానివలన నీకపాయమును, బాధయు, తప్పు, సహజమగు ప్రేమవలె సంతోషము నీయజాలదు. నీనడవడి చక్కఁగ లేకుండుటచే లోకమున నపవాదమల్లుకొని యున్నది. తండ్రిగారిమనమునకు సంతాపకారణముగ నున్నది. దానికి తోడుగ నింటకలవారియెడ నిట్టి వసంగతమును సలుపజూచు చుంటివి. ఆయన కాగ్రహము జనించును. దానివలన కీడుగలుగక మానదు. మరియూరఁగ సంచరింపుము. కుటుంబగౌరవమును కాపాడఁజూడుము.

ప్ర — కమలా! నీప్రసంగము సందుచేసికొని లీల మెల్లగ తప్పించుకొని పోయినది. కానిమ్ము. లోకమున నుభయులును ప్రేమించియే పెండ్లిచేసికొనుచుండిరా. తల్లిదండ్రులిష్టమైనవారినిచూచి చేయుచుండిరా. అనురాగము వారికూడికవలన కలుగవలసినదేకాని మొదటనే కలుగవలెననుట యేమిమాట.

అటువంటివి నూటికో కోటికో యొక్కటుండుటరుదు. మగవా నికగలిగిన ప్రేమకు మగువలు కాదనకూడదు. మగవాడు స్వతంత్రుడు, వానిచెట్టబట్టి యాడుది సుఖపడఁజూడవలెను. తను మను, పరిమించితినని, యేకలహీనునినో, యేధనహీనునో, కట్టుకొనినచో కలుగులాభ మేమి. నాకింక దీర్చుకొనలేనప్పుడు చూచుకొందును. ఇక తారసింపనే తారసింపదా? నావలపు దీర్పక యేవిధమున మానగలదు. ఎంతకాలము తప్పించుకొన గలదు. దానితో పొందలేనినాడు నన్నీ పేరునపిలువకుము. నాడు నాప్రజ్ఞ పట్టినపట్టు నెరవేరువరకును నిద్రింపను. దానికి నేను పనికిరానుగా. ఏలాగున పనికిరానో, ఎందుకొప్పుకొనవో, చూచెదగాక!

కమ—నీకు మతిపోయినది. బాగుపడు యోగములేదు. దుర్మార్గులతో దిరుగుచుంటివి. క్రూరకార్యము లాచరించు చుంటివి. పెద్దల పేరు పాడుచేయుచుంటివి. పరువుప్రతిష్టలు మాపుచుంటివి. ఇంటగల యాడుతోనైన నిష్టముగనుండ జూడవు. అదుదానిపై కక్షసాధింపనుంటివి. పిచ్చుకపై బ్రహ్మాస్త్రమును ప్రయోగింపఁజూడకు. ముందు రానున్న యపాయములను గుర్తింపఁజాలకుంటివి. ప్రభుత్వమువారు నిన్ను బట్టనుండిరి. నీమూలమున తండ్రిగారి కపయశము వచ్చినది. రాజకీయపు చిక్కులు కూడ వచ్చునట్టులున్నవి. తండ్రిగారిని వార్ధికావస్థలో దుఃఖ పెట్టజూడకు. మంచిగనడచుకొని యాయనమర్యాద నిలుపుము.

ప్రతా—నామంచిచెష్టలు నాకు తెలియకపోవు. నా

స్వేచ్ఛకు భంగముగ నేనెప్పుడును సంచరింపఁబోను. ఆపద వచ్చునని భయపడిన తప్పిపోదు. వచ్చినప్పుడు తెలివిగలిగి తప్పించుకొనుట మంచిది. దానినట్లు చూచుకొందము.

౩

లీల మనమున సంతోషవిషాదములు తాండవ మాడుచున్నవి. తాను ప్రేమించిన విజయుడు మొదట యనాదరమును జూపినను తుదకు వశుఁడై చేపట్ట నొప్పుకొనెను. ఆతలంపు మనమునకుఁ దగిలినప్పుడు సంతోషము. దుర్మార్గుడైన పిత్రాప్తుడు బలవంతముగ బట్టి యభిమానమును చూరగొని జీవితమును దుఃఖభాజనము గావించునేమో యను విషాదము. ఇవి యుండఁగ పెద్దబెంగ యామెను పీడించుచున్నది. వారియింటనే జీవించుచు తలఁదాచుకొనుచున్నది. దుర్మార్గమునకు పూనుకున్నవాడు యజమాని తనయుఁడు. అందు నెల్లవేళల నన్నెవరు కనిపెట్టుకొనియుండి నాకు తోడుపడఁగలుగుదురు. మంచి చెప్పిన వినువాడు కాడు. కూడదని తెలిపిన మానుకొను గుణము లేదు. సజ్జనుఁడు కాడు. క్రూరకార్యములనుఁ జేయుటకు జంకడు. పైగ త్రాగుడు కలవాటుపడినాడు. మొన్న

నాతో మాటలాడినప్పుడు సహింపరాని మర్యాసన యాతనోటి నుండి వచ్చినది. అసలే కోతి, దానిపై కల్లు త్రావినది. పైగ నిప్పు దొక్కినది. పై పెచ్చు భూతముపట్టినదన్నట్లు తండ్రితో తగవులాట, పరిజనులతో గుద్దులాట, యింటగల వారితో బూతులాట, యిట్టివానితో నెవరు పడగలరు. ఇవి తలచుకొనిన నాగుండె దడదడ లాడుచుండును. నన్ను పెండ్లియాడుట ఇష్టమునుగాదట, యుంపుడుకత్తెగఁ జేయదలంచినాడు. ఎంతటి నీచపుకార్యము. ఏమి దుస్సాహసము. తెలుపుటకు నోరెటువచ్చినదో. మోటుమానిసి. నాయభిలాష దీర్చకయెట్లు తప్పించుకొని పోగలనో, ఎక్కడదాగెదనో చూచెదనులేయని ప్రతాపమును బలికి నన్ను పొందలేనినాడు నన్నీ పేరునఁ బిలువకుమని ప్రతిజ్ఞఁజేసినాడు. అవమానము వచ్చెడునేమో. అది తటస్థింపనున్న నెట్లుతప్పించుకొనవలెనో పాలుపోవుటలేదు. తండ్రితో వివాదపడెను. తండ్రికితడనినయసహ్యము. ఎట్టకాలమున కింటికి చేరుకొనును. అదియొక మంచిగ కనుపడుచున్నది ఈతని నడవడి చెడుమార్గమున బడియుండుటచే విసిగి, కమలను వేగముగ వివాహముఁ జేయతండ్రి త్వరపడుచున్నట్లున్నది. నాతలంపును కమలకుఁ దెలిపితినేని తండ్రితో నీవిషయము మాటలాడి, మావివాహముగూడ నామె వివాహముతో జరుపుయత్నము జరుగును. విజయునియందును నాయందును జయదేవమహాశయునకాదరభావమేకాని వేరుభావములేదు. మాకలయిక కనుమతింప వలయునేకాని మారాడఁ గూడదు. ప్రతా

పుడింట నిలచియున్నాడు. రాధిచే విచ్చలవిడిగ దిరుగుటకు వీలులేకుండ నున్నది. కమలతో నాయభిలాషను దెలిపి యామె తండ్రికి నివేదింపఁజేయ నీనాఁడె ప్రయత్నించెదను. నాయునికి పరిస్థితావస్థలబట్టి చూచిన విషముముగ నున్నది. విజయుడు రక్షింపఁగలఁడు నాకేమి యనుకొందమనుటకు వీలులేదు. అతఁడును వీరిపై నాధారపడుటయేగాక యిచ్చటనే పనిజేయుచుండుటచేతను, మూడువేళల పొలమున నుండవలసియుండుటచేతను ననుగాపాడుటకు తగినంత యవకాశమతనికి కలుగఁబోదు. మరియాదకు లోపముగలిగినచో నను చేపట్ట నిచ్చగింపఁడు. ప్రతాపుడు నన్నుద్ధరించు ననుకొందమన్న యతనియునికి యతనికే కుదురుగలేనప్పుడు నాపనియసంగతి గాకమానదు. నాజాగ్రత్తలో నేనుండకపోలేను. ఏసమయమెట్టిదో తెలిసికొనలేము. ఎల్లప్పుడును మనమనుకొనునట్లు కూడిరాదు. రాధకు ప్రతాపపుని యందుచాలప్రేమ. అతఁడేది చెప్పినను అది చేయ సిద్ధముగనుండును. అతఁడు నావిషయ మామెకు తెలిపినచో నన్నామెయేమి యుపాయమునకుపాలుపడఁజేయునో తెలియదు. ఇంటనెప్పుడు కనిపెట్టుకొనియుండి యిల్లుదిద్దుయిల్లాలి ప్రోద్బలమే వచ్చిపడినయెడల నేనేమిగావలయునో తోచుటలేదు. రాధకు విజయుడు కొడుకు. అతడు నన్నునే నతనిని, ప్రేమించితిమని వినిన, యామె కిష్టములేకున్నచో మాపొందున కియ్యకొనకపోవుటయెగాక యేమికీడు మూడఁజేయునోగదా? నామనోరథమీడేరుటకు దైవము తోడుపడునో లేదో. ప్రతాపునిమాటలువిని

రాఘవన్నాతని కప్పగించునేమో. పాముసంచరించెడి యింట కాపురమున్న వారిగతిగ నున్నది నాబ్రతుకు. మనస్సు ప్రతి క్షణమపాయమునకు లోనగుదునేమొ యనుసందేహముచే యాందోళన పడుచున్నది. పరితాపుని దుండగమును కమలతండ్రికిది వరకే తెలియఁ జేసియుందును. తండ్రిమందలించిన వినెడిపాటి వివేకమతనికున్నదని నమ్మవీలులేదు. వెఱ్ఱివానిచేతి రాయివంటి వాఁడు. సాధ్యమయినంతవరకు పరితాపుని కంటబడకుండ సంచరింపయత్నించెదను. అదిగో కమల పుస్తకమును చదువుచు నెమ్మదిగ నీవంకకే నడచివచ్చుచున్నది. ఆమెతో నీసమాచారమును తెలిపెదనని సమీపించి తనగదికి తీసికొనివచ్చి కూర్చుండఁబెట్టి కమలా! మొన్నమీయన్నచేసిన దుండగమును నీవాపకున్నచో నాగతియేమయ్యెడిదో గదా. నాటినుండియు నాకు దిగులుగనున్నది. నామనోవేదనను వినదగినదానవు, తీర్పఁదగినదానవు నీవు తప్ప నితరులు గానరారు. తోడునీడవు నీవేయని నమ్మియుంటిని. నాజననీ జనకులను నేనెఱుంగను. జననీజనకులును దైవమును మీతండ్రిగారేయగుదురు. బాధ్యతగలవారును సుజనులు నగుటచే మీప్రాపుననింతవరకునుహాయిగ జీవితమును గడపితిని. నీతోపాటు విద్యను నేర్చితిని. ఏవిధమగు లోపమును లేకుండ కంటికిరెప్పవలె కాపాడి రక్షించుచుండిరి. నాడుపరితాపుడు బలవంతముచేసిన నేను వినక తప్పించుకొని పోతినని క్రోధమువహించి తనచెడుతలంపును దీర్చికొన ప్రతిన పట్టియున్నాఁడు. యెఱుఁగుదువు. నాటినుండియు నోటికన్నము

గాని కంటికి నిదురగాని రుచించుటలేదు. ప్రేమకు నిధానమైన వానిని వివాహమాడి జీవితమును న్యాయముగ గడపనుంటిని గాని ధనవంతుడని యాశపడ నీతని విడనాడి నడచుకొనుతలంపులేదు. మానినుల కభిమానరక్షణము మంచిభూషణము. స్వేచ్ఛమగు సుఖమున కాశించి, నీతని విడనాడుట తగదు. వివాహమాడిఁబోదుమట. కులటగఁజేసియేలుకొనునట. తగదని తెలిపిన వినలేదు. నీతులు పలుకుచుంటివేయని హేళన చేసినాడు. నాకాతని యందువలపులేదు. నాప్రేమను మరియొకరికి కర్పించి యుంటిని ఒప్పించుకొంటిని. వరియించుకొంటిని. నాప్రేమదండ నాతని గళమునలంకరించితిని. మనఃపూర్తిగ నాతఁడు నాప్రేమ కలరి నాచెట్టపట్టి సుఖింప నున్నాడు. అతనినిగాక లక్షాధికారినైన నను వరింపఁబోను. బలవంతముగ నన్ను పాడుచేసిన ప్రాణమును పాయుదును. నాకోరిక నెరవేరుటకు నీసాయముగావలయును. నీవు నాకొనరింపవలసిన యుపకారమును తప్పకచేయుదువని నమ్మితిని. మీజనకునితో లీల విజయుని ప్రేమించినదని తెలుపుము. అందులకాత డియ్యకొనెనని వచింపుము. నీవివాహముతో మావివాహమును జరిగింప నేర్పాటుచేయుము. నాయంతటనేనా విషయము నాయనతో వచింపవలెను. చనువుగలదానవు. క్షేమమును గోరుదానవు. సోదరివి గనుక నామనమునగల తలంపును సిగ్గును విడచి ముందు తెలిపితిని. నన్ను చెలియవికన్న నెక్కుడుగఁ జూచుచుంటివి. దిక్కుమాలిననన్నుద్ధరింప నీవుతక్క నితరులు కానరారు. తండ్రిగారివద్దకు రమ్మందు

హా యట్లనే వచ్చెదను. నేనేపోయి చెప్పెదనందువా మహాభాగు. నన్ను దరిజేర్చు భారమును వహించుకొనుము. ఆలస్యము ప్రమాదమునకు మూలమగునట్లగుపించుచున్నది. ఎప్పుడును లేనిది పరితాపుడింట నిలచియున్నాడు. నాపై పగదీర్చుకొనుటకుగా నున్న నెపుడు నిటవచ్చి యటుపోవు వాఁడిలకదలక యింటనుండెను. ఏమి యాలోచనమును చేయుచున్నాడో తెలియదు. అకస్మాత్తుగవచ్చి పైబడునేమోయను భయము. పోకిరీలు స్నేహితులు, ఏమి చేయించినను చేయించగలడు. నామర్యాదకాపాడు భారము నీయందుంచుకలను. వేగముగ నీయుపాయమును జనకున కెఱిగింపుము. దానినాతఁడుపాయముచూపి నాభయము తొలగగలడు.

కమ:—లీలా! భయపడకుము. పరితాపుడొనరించిన దుండగమును తండ్రిగారికి చెప్పితిని. అతఁడయ్యో! దుర్మార్గుడు లీలను ద్రోహమొనర్పదలంచెనాయని చాలనొచ్చుకొనెను. నీయువమానమున కాయన సహింపనోపడు. పరితాపుని నన్ను గాని విజయుని నిన్నుగాని నేరుగఁ జూచు సాహసమాయనకులేదు. పరితాపుని మూర్ఖతనమును వినిననాటనుండియు మన వివాహ ప్రయత్నమును సలుపగ నెంచినాడు. నీవు విజయుని ప్రేమించితివని యాయనకుఁ దెలియును. ఇతరత్రప్రయత్నము గావించు చుండెను. నీయనురాగము విజయునిపై నిలిపితివనియు నందులకతఁడొప్పుకొనెననియుఁ దెలిపితినేని యాతఁడియ్యకొనును. నీకువరుని వెదుకవలసిన ప్రయాసమాయనకుండదు. విజయుఁ

ము నిన్ను చేపట్టనుండెనను చుంటివి. బాగుగనున్నది. ఒకరినొక రు ప్రేమించినదానివలన సంసారము మనోజ్ఞముగనుండి సౌఖ్యమున కాలవాలమగుననుటకు సందియముండదు. నీసదృష్టవంతురాలవు. నాకు నరుఁడెట్టివాఁడు లభించునో నిర్ణయింపవీలుపడదు. తల్లిదండ్రులు పుత్రికలను భాగ్యవంతులను జూచి ముడిపెట్టుచుందురు. దంపతుల కనుగుణ్యయుమదిరిన నొసటియు కుదురకపోయిన నొకలుగు సుఖముమగనలయునాఁ? ఆడవాండ్రకిది యొకగొప్పగండము. యువతులుసాధారణముగ నన్యోన్యానురాగమునుతొరకె వివాహబంధమునకుఁ జిక్కువగలపాలగు చుందురు సీయుదంతమునిప్పుడేపోయి తండ్రిగారికిఁదెలిపెదను. నీవువచ్చిన రావచ్చును. నీతండ్రిగారి కడకుఁబోవు చుంటినని బయలుదేరినది. లీలయామె వెన్నంటిచనినది. జయదేవుడొక చోఁగూర్చుండి కాగితములనుఁజూచుకొనుచుండెను. కమలయూ తనియుండకచని నిలచినది కమలతలుపుచాటున నిలచినది. జయదేవుడు చూచుచున్న కాగితములను మడచికట్టగట్టియినుపపెట్టెయందు భద్రపరచెను. అనంతరముకమల తండ్రితో లీలావిజయునుయనురాగమును వివరించివారికి పెండ్లిగావించిన బాగుగనుండునని తెలిపినది. నీయభిప్రాయమును దెలిసికొను తలపున లీలవేచియున్నది. ప్రతాపునిచేతమున కవమానము కలుగునను శంకలీలను పీడించుచున్నది. మనోవేదనచే కృశించుచున్నది. వెలుపలకు వచ్చుటకుఁగూడజడియుచున్నది. ఎల్లపుడును తలుపు బిగించి యింటగూర్చుండు చున్నది. కత్తెరబోను వంటిజీవితముదుర్భర

ముగ నుండును. ప్రతాపునిబాధ సమీపించును. సహింపుగనుండలేదు. అతడింటనుండుట దెలిసిన రక్షకభటులచర్చ వచ్చిపడకమానదు. అతడుండుటవలనగలుగఁబోయెడి యాపదలుదప్పు మార్గమును వెతుకకున్న నవమానము వచ్చిపడును. ఇంటనున్నవైనము తెలిసినచో యీపాటికేవచ్చిచుట్టుకొనియుందురు. ఏదియో యొకమార్గము వేగముగ గావించినగాని మరియాదదక్కదు.

జయ:—అతఁడువచ్చెననియింటివారిగాని యింతవరకును కంటఁబడలేదు. బాగుపడు తలంపతనికి లేదు. రక్షకభటులకుఁ జిక్కుట లేదు. వారి కన్నులలో మన్నుగొట్టుచుండెను. నాకు వీనిసంపర్కము వదలించుకొను వీలుగనబడదు. న్యాయముగ ప్రవర్తించి బ్రతుకుఁ గాలమును నిర్వహించుకొనడు. ఏమి చేయవలయునో యెట్లు వీని శాంతపరచగలనో తెలియదు. పోయినవాఁడు పోవక మాటిమాటికి వచ్చి పీడించుచున్నాడు. నాకు కనఁబడిన చెప్పవలసినదేదియు చెప్పి వదలించుకొనెదను. లీలావిజయుల సంబంధమునాకు బాగుగనే యున్నది. వారికి పెండ్లిచేసిన నాబరువు కొంత తగ్గగలదు. రాధ దీనికి సమ్మతించునో లేదో యడిగి చూడుము. ఆమె యడ్డుపెట్టకున్నచో చేసివేసెదను.

ఇంతలో ప్రతాపుఁడు తండ్రియున్న యెడకువచ్చెను. లీల యతనిరాకకు తొట్రుపడి చల్లగ నందుండిజారి తనగదికిచేరుకొన్నది. కమల ప్రతాపునిగని మూడునాళ్లయి వచ్చియు తండ్రిగారి కంటబడకుంటివి. ఆయన నిన్నుచూడదలచుచుండెను. ఇదియేనా తండ్రియెడ బిడ్డలకుండవలసిన విధేయత.

ప్రతా :— తండ్రిగారిని కలసికొందమనియే వచ్చితిని. వచ్చిననాటినుండియు రాధతో ముచ్చటించుచుంటిని. తండ్రి గారు కార్యనిమగ్నులై యుండుటచే వారికేల తొందర గలిగింపవలెనని యూరకొంటిని.

జయ :—నీకుమాటలాడు సమయమే దొరకలేదు. రాధతోమాట లీనాటికైన ముగిసిన వినయమే. ఆమె నీదుర్మార్గమునకు మంచిపుడ. నీచెడునడతకామెయే కారకురాలు. బాగుగ నాలోచన చెప్పినదా? కారాగారము చూచిరమ్మన్నదా. మీయాలోచనలంతకు మించియున్నదా. బాగుపడవు నీతో పాటునాకుగూడ బంధనను తెచ్చిపెట్టరు. దుష్టునకు దూరముగ నుండుటమంచిది. నీవికముందిచ్చటకు రావలదు. నీమూలమున పరువుపోవుటయేగాక, మర్యాదకుటుంబమునకు తొందరవచ్చి పడును. నీతుంటరి ప్రభావము పత్రికలో ప్రకటింపబడినది. రక్షకభటుల నెటుతప్పించుకొని వచ్చితివో తెలియదు. ఖండితముగ తెలుపుచు టిని వినుము. ఈయింటకాని డకుము. నాకంట బడకుము. పొమ్ము.

ప్రతా :—ఏదియో యొకటి తెగతెంపు జేసికొందమనియె వచ్చితిని. నీకుకూడ నటుజేయవలెననె యున్నది. కానిమ్ము నేనిక రావలసిన యగత్యములేకుండ నావంతునకు జాతగినదేదియో మర్యాదగ పంచియిమ్ము. నేనడుగుట నీవు లేదుపొమ్మనుట సత్రేహతుకముగ లేదు. నీకెందుకాయాసము. ఇవ్వవలసినదేదియోయిచ్చి నన్ను బంపుము.

జయ:—మాటి మాటికి తేతెమ్మని పీడించి పుచ్చుకున్న మొత్తము నీవాటాకు మించియున్నది. నాకు దెలియకుండ పట్టుకొనిపోయినది పోనేపోయినది నేనికనీకిన్వవలసినదిగాని నీవునన్నడుగవలసినదిగాని లేదు. గుంటరులతో గూడియాస్థిసంతయునిదివరకేతగలవేసితివి మిగిలినదియీయిల్లును తగులబెట్టెనబాగుండునని చూచుచుంటివి వీలులేదు నీకొకచిల్లిగవ్వయైననీయబడదు పెందలకడనేకదలిపొమ్ము మరునాడగలేచిపోక పేచీకిసిద్ధపడెదలంచెదవేని పోలీసులకప్పగింపగలను.

ప్రతా:—నీయంతలనీవిచ్చినట్లుగనబడుటలేదు నేనుపుచ్చుకొనలేకపోను ఎట్లునన్నడ్డగింపగలవో చూచెదననిచరచరయినుపపెట్టెవంకకునడచుచుండెను జయదేవుడు లేచినిలచియడుగు ముందువేయకుము ఆగుమని యడ్డుగనిలచియాపెను అతడొక గెంటుగెంటెను ఇతడొకనెట్టునెట్టెను కలియబడుటకుసిద్ధపడిరి కమలప్రతాపునివెనుకనుండిలాగిపట్టినది ఈగందరగోళమును విని యింటగలనౌకరులు రాధపరుగెత్తుకొనివచ్చిరి జయదేవునికోపమాగలేదు పోపొమ్మనిప్రతాపునిగెంటుచుండెను కమలతండ్రిని రాధప్రతాపుని వెనుకకు దీసికొనిపోయిరి.

ప్రతా:—నారాకనీకిష్టములేనప్పుడు నాదేదోనాకుపారవేయుమనిననీకంతకంటకమెందుకు కానిమ్ము పుచ్చుకొనలేకపోయినచూచెదను లేనీయంతటనీవునాకొసగలేవునాయంతనేపుచ్చుకొననున్నప్పుడడ్డుపెట్టలేవు పోలీసులకప్పగించెదనని బెదిరించుచుంటివిసరెపోలీసులునీవునేమిచేయుదురో చూచెదనుకానిమ్ము

కమ:—సోదరా! యిదివరలోపుచ్చుకొన్న సొమ్మువా
డుజేసితివి ఇప్పుడునావంతునాకిమ్మనుచుంటివి ఇచ్చెదరనుకొం
దము దానిని దాచుకొనగలుగుదువా? అదికాస్తయు గడతేరిన
తరువాత చేయవలసినదేమి జీవితమెట్లుగడచును ముందుయో
చనలేనినీకుగతియేమి ఎవరిపంచను జేరుదువు కష్టములకుమూల
మైనదరిద్రముతో బాధపడుటయుచిదో, పెద్దలమాటవినిన్యా
యముగనడచుకొనిసుఖపడుట బాగోయాలోచించుము నేనుసం
పాదించుకొనలెనా యనియనుకొందువేమొ ఉన్నదినిలువ బెట్టు
కొనలేనప్పుడు సంపాదించుకొని సంపన్నుడవుకాగలవా? బ్రతు
కలేకపోనను కొనుచుంటివేమొ తిన తిండియు కట్టగుడ్డయు స
మకూర్చుకొననవస్థపడనేల ఉన్నదానిని భద్రపరచుకొని య
నుభవించుటమేలుగదా? తండ్రిగారితోపంతములాడి యున్న
దూడగొట్టుకొని చెడిపోజూడకుము ముందుగతియేమాయని త
లపోయుము దినములెప్పుడును ఒకవిధముగజరుగవు కాలుచె
య్యి వంగినప్పుడు నడచువిధమెట్లోతలంపుము ఇచ్చకములాడినీ
చేతిడబ్బు కర్చుపెట్టించు వారేగాని యిదికాస్త చెల్లిపోయిన
వెనుక యొకకానిచేతబెట్టరు సరిగదా నీవంకచూడనైననుచూ
డరు నాపలుకునమ్ముము జ్ఞాపకముంచుకొనుము

ప్రితా:—ధనమున్నందుకుపయోగమేమి తాముదినుట
యితరులకింతపెట్టుటచేయనిచో దానికిగతియేమి దాచిదాచి దొం
గలకో దొరలకో యప్పగించెరదా ఇతరులపాలైనవచ్చున దేమి
చారము పోగొట్టుకొని చింతించుటకంటెయనుభవించి సుఖం

చుట మంచిగాదా? పట్టునిండ తేనెను నింపిన తేనెటీగ తానుదినక దానిని పరులపాలు చేసి నగచున్నట్లు లేలనడుగవలెను ప్రతియేటమన కువచ్చునాదాయమును వెచ్చించిన లోపమేమిగలుగును.

జయ:—ఉన్న దంతయు నూడ్చి పెట్టఁదలచు నీ తెగువకు మెచ్చవచ్చును నీవంటి తెలితక్కువ పెద్దమ్మల కెనడు చెప్పగలదు చాలుచాలు ఈపాటికిందుండి దయచేయుము నీనీతులు మేము వినవసరము లేదు.

మాటిమాటికి లేచిపొమ్మనుచున్న తండ్రిమాటలకుకోపించిన ప్రతాపుడు సరియొపోవుచుంటిని జ్ఞాపకముంచుకొనుము

---

# ౮

భైరవుడును భీముఁడును తుపాకులను బట్టుకొని గుహవెలుపలికి వచ్చిరి. వెంటకొందరు పొడుగుపాటి యీటెలను బట్టి బయలుదేరిరి. పర్వతముచుట్టునుగల యడవిని బడి తిరుగుచుండిరి. ఈటెలతో తుప్పలమీదను డొంకలమీదను గొట్టి బెదరించుచుండిరి. అలుకుడి గనిపించలేదు. దట్టముగనున్న పొదచెంగట పంది యడుగులజాడ కనుపించినది. దానిచుట్టును జేరి బెదరించిరి. జంతువేదియు వెలుపలకు రాలేదు. ఈటెకఱ్ఱతో కొమ్మలనొత్తిగించితొంగిచూచుటకొకడువంగెను.అందున్న పంది ఘుర్ఘురించుచు వానిమీదకువచ్చి పడనుండ వాడుతప్పిం

చుకొనెను. దానిగురగురలకు తక్కినవారు దూరముగ దొలఁ
గిరి. ఒకఁడు తనయీటెమొన పంది ముందుజబ్బకు తాకించి
యదుమ బోయెను. అది వెంటనే యొక యూపున విరచి
మరియొక పొదలో దూరినది. అది మిగుల దట్టముగనుండి
యొత్తిగించుటకు సాధ్యముకాలేదు. కనుపించి బుకాయించి
పోయిన పంది తెలివికి మెచ్చి దానిని పోనివ్వకూడదని చాల
ప్రయాసపడిచూచిరి. అదికనుపించలేదు. అందొకచోట దొంక
పై కెగబ్రాకి కొనలందుకొనుచున్న దుప్పియొకటి వీరిమాటల
చప్పుడు విని చెవులు నిక్కించి మెడ త్రిప్పిచూచి భయమున
బెదరి ఛెంగునదాటినది. భైరవుడదిగని ముందునకునంగి నడచి
యది వచ్చుమార్గమున కొకవంకగ నక్కితుపాకు నెదురొమ్మున
కానించి గుఱ్ఱమునెక్కువెట్టి నిలుచుండెను. గుఱికి వీలగునట్లు
రెండడుగులు ముందునకువేసి గుండెకు గుఱిచూచి గుఱ్ఱ మని
పించినాడు. గుండెను నాటిన గుండుదెబ్బకు దుప్పి యొక్కగెం
తు గెంతి ప్రాణము కడముట్టయొరగి నేలకూలినది. తక్కిన
వారాధ్వనిని విని వేగముగవచ్చి భైరవునిగని యదిపడినచోటు
నకు వచ్చి చూచిరి. ముందు వెనుక కాళ్లను వేరు వేరుగ నంట
గట్టి మధ్య కఱ్ఱనుజొనిపి మూపున నిడికొని గుహకుచేరిరి.
భీముఁడు సారాయమును తెచ్చుట కిరువురను నియమించెను.
తక్కినవారు దుప్పిచర్మమును దిగదీసి మాంసమును గోసిరి.
భైరవ భీము లిరువురును కొంతమాంసమును పుల్లలకు గ్రుచ్చి
కాల్చి తమనద్దనిదివరకు మిగిలిన సారాయమును ద్రావి మాం

సమును దినుచుండిరి. వంట ప్రయత్నము జేసిరి. సారాయము దెచ్చుటకై పోయినవారిరువురును మోయగలిగినంత చెరియొక పంటినిండ కొనివచ్చిరి. వంటతయారయినది. జట్టువారందరు వరుసగ కూర్చునిరి. మాంసము వడ్డించువారు వడ్డించుచుండిరి. సారాయమును దొప్పలలో బోసి యందించుచుండిరి. ప్రతివాడును తప్పతాగి జోగువారు, తూలిపడువారు, ప్రక్క కొరగి నిదురించువారుగా మారిరి. మోహినిని తాగుమని భైరవుడు బలవంతముచేసినాడు. దొప్పతో తెచ్చి నోటికందించినాడు. రెండు గుటకలు వేసినది. దానితో నాలుకకు చురుకుతనము కలిగినది. ఉత్సాహము పుట్టినది పాడుట కారంభించినది ఒకరిద్దరుమోహినిపాటకు తాళమువేయ నారంభించిరి భైరవునికి మోహినిపైవలపుగలదు సారాయముమత్తుతోడైనది పాటలకామోద్రేకముకలిగించినది మనసూటలూరినది తలతిప్పుటకుమొదలుపెట్టినాడు వింతనవ్వు విరగబాటు పరవశ్యము ప్రక్కకొరగిమోహినిపైబడెను తప్పుకొనలేవబోయి ఆనందమునమునిగియామెచేతులుబట్టుకొని ఓనారామచిలుకా! ఓనాపిగిలిపిట్టా! యోనారాజహంసాయనిసందిటముద్దుచుకున్నాడు బిగించిపట్టినాడు సహించలేకతప్పించుకొనఁబోయినది విడువలేదుమోముమోమునజేర్చి నాముద్దులగుమ్మా! నాయొయ్యారిబొమ్మా! నేతాళసమ్మా! యనిముదులకు మొదలుపెట్టినాడు విడిపించుకొన జూచినది సాధ్యముకాలేదు ఏమియందముహోయిహోయి యనిబుగ్గలుకొరుకుటకారంభించినాడు బాధకుతాళలేక పెనుగు

లాడినది మొగమెఱ్ఱబడినది చమటపట్టినది పైటజారినది పట్టి
నకౌగిలించిచేయవలసినపనిచేసినాడు తన్నితోసివేసినది చేయిప
ట్టుకొనితనపైకిలాగిక్రిందపడినాడు. ఊపునవచ్చిమోహినిమీదప
డ్డది. సకలతిప్పలుపెట్టినాడు గిల్లి రక్కి కొరికెవిడిపించుకొన్నది.
త్రోసివేసినది పడిపోయినాడు తెలివిలేదు దొర్లినాడు తిరుగలే
చిరాలేదు బ్రతుకజీవుడాయని గృహలోనికిపోయినది భైరవుడు
కావించినమండగమునకు తరముగానికోపమువచ్చినది మోహిని
కి రివాల్వరుతీసినది తోటాపెట్టినది వెలుపలకువచ్చి పడియున్న
వానిని కొట్టివేయుటకుసిద్ధపడినది భీముడదిచూచి వెనుకపాటు
నవచ్చి రివాల్వరును లాగివేసినాడు. వాడనిననెకోపము పైగత
నకార్యముకష్టపడిపాడుజేసినాడు మరింతకోపమువచ్చినది. ఊ
రకొన్నకొలదిని చెలరేగుచున్నారు తొందరపడకుడు ప్రతాపు
డురానీ మీపొగరుతీయించెదను. జ్ఞాపకముంచుకొనుమని కనులె
ఱ్ఱజేసితలపంకించినది ఇంతలో భైరవుడులేచి మోహినిని కౌగ
లించుకొనినాడు గుద్దుటకారంభించినది రెండుపడిగుద్దులుబల
ముగముక్కుపై తగిలినవి రక్తముకారనారంభించినది భైరవునికది
తెలియనెలేదు భీముడువచ్చి విడిపించిమొగమునసీళ్లుకొట్టినాడు
నెత్తురుకట్టినది మీకింతకండకావరమా మీ తెగసాగుడివదిలించి
వేసెదను అది చేయకపోయిననేనుమోహినినెకాను కానిండని
దూరముగపోయికూర్చున్నది. ప్రతాపుడు తండ్రియింటనుండి
బయలుదేరికాళ్లీడ్చుకొనుచువచ్చిచేరినాడు. అతనిని జూచుట

తోడనె మోహినికి దుఃఖమాగలేదు పైటచెంగు మోమునకడ్డముపెట్టుకొని వెక్కి వెక్కి యేడ్వనారంభించినది.

ప్రతా:—ఎందుకది కారణమును దెలుపుము.

మో:—భైరవుడు కౌగలించి బలవంతముగ బుగ్గలుకొరికి సకలతిప్పలుపెట్టి యవమానపరచినాడు. ఇవిగో కాట్లు పట్టుతప్పించుటకు పెనగులాడితిని పైటజారినది రవికపట్టి చింపినాడు. ఇదుగో మాడుము. ఈయవమానము సహించలేను. పైగభీముడతనికి తోడుపడినాడు. నామీదకతనినుసుకొలిపినాడు. వీండ్రిద్దరు నాపాలిటయములు. వీళ్లదగ్గర నేనుబ్రతుకలేను. భైరవుడు నాబైసితీయకమానడు. నన్నుకామించియున్నాడు. బలవంతముగ నాకుసారాయిపట్టినాడు తప్పత్రాగిమత్తెక్కియుండుటచే మానినాడు కానిలేకున్న నింతకుముందె కోర్కెకొనసాగించుకొనియుండును. మోటపశువుమీదాననను లక్ష్యముకూడలేదు మీరువాండ్రిని శిక్షింపకపోయినచో బ్రతుకలేను. పరువుపోయినతరువాత ప్రాణముండినకార్యమేమి. మీయుంపుడుకత్తెనైన వారేమి చేసినమీకుపమ్మతమే నావానినోటమట్టిగొట్ట ఎంతలేసిమాటలు. వానివలపుదీర్పవలెనట పట్టరానితమకముగలదట తీర్పకుండుటమంచిదిగాదట బ్రతిమిలాట బలవంతము మీదబడుట ఏమిచెప్పను. వానికావరముకండ్లుకప్పియున్నది మమకారముతో మండిపోవుచున్నాడు. ఈయమయాతనపడలేను మిమ్మునుగానట్టు మీరూరకొనుదురా పులుపడుటకునేనుంటినిగదా. వాళ్లయిష్టమువచ్చినట్లునన్ను బాధలబెట్టెదరు.

ప్రతా:—తప్పత్రాగి తెలివితప్పి యొడలు తెలియక యట్లు చెసినాడు. దుర్మార్గుడు పొగరడగునట్లు చీవాట్లుపెట్టి మందలిం చెదను పెంకెతనము జూపినచో దుమ్ములువిరుగగొట్టెదను నీవు దుఃఖింపకుము భీముడు తెలివిగానున్నాడు పిలిచియడిగెద భీమా! యిటురమ్ము భైరవుడు మోహినినిబట్టి పెనుగులాడికలయునా శించెనట యెందుకంతపొగరు నీవుకూడ వానికి సాయపడితి వట ఇదియేనా మీరుచేయవలసినది నేనింటలేనప్పుడు కూడని పనులకుసాహసించి మోహినికపకారముచేయగడంగిరా ఏమి టాసాహసము ఎంతభయములేనిపనిజేసితిరి తిన్నగనడచుకొను డు లేకున్న నూరకొనువాడగాను.

భీము:—భైరవుడు తప్పత్రాగుటచే తెలివిదప్పితూలి మీదపడుచుంటచే లేవదీసితిని మోహినితో్రిసివేసినప్పుడు రా తిమీదపడిన తలపగులునని పట్టుకొంటిని మీది మీదికిపో వునప్పుడడ్డుకొంటిని ఇంతకుతప్పనేను చేసినతప్పేమి కలదుమంచి చేసిన నదిమీకుచెడ్డగ దోచిననేనేమిచేయను. భైరవునకు తెలి విలేకతూలిపడినాడు చేయవలెనని చేసినదేమున్నది.

మో:—కప్పిపెట్టకు అంతేనా వాడుచేసినది. నాముద్దు గుమ్మా! నావయ్యారిబొమ్మా! నారామచిలుకా! రావే రావే ముద్దియ్యవేయని కౌగలించి పట్టుకొని బుగ్గలుకొరకలేదా? ఎందులకబద్ధమాడెదవు. ఇదంతయు చూచుచు నూరకుంటివి గాని నామీదకువచ్చినప్పుడు కూడదని యాపితివా?

భీము:—తూలిపడుచు నీమీఁదకు వచ్చినప్పుడడ్డుకొంటిని. నీవువానిత్రోసివేసినప్పుడు తలపగులునని పట్టుకొంటిని. వానిని చంపుటకు త్రోసుపడలేదనుచుంటివి. బాగుగనున్నది నీమాట. నేనుచూచినంతవరకు నీకుసాయమేచేసితిని. ఇంతకు నీవుపాడుటవలన వచ్చినది యీగందరగోళమంతయును.

మో:—నేనువానిపట్టు తప్పించుకొన పెనుగులాడినప్పుడు సాయపడితివా? నారవికపట్టిచింపినప్పుడు త్రోదుపడితివా? నేనుకొట్టబోయినప్పుడు వెనుకనుండి పట్టిలాగివేసితివి. అది యేనా నాకుచేసినసాయము.

భీము:—రివాల్వరుతో మతితప్పియున్నవానిని కొట్టి చంపచూచితివి. మతిలేనివానిని చంపుటమంచిదికాదని ఆపితిని. నీవు ముక్కుపైగుద్దిన గుద్దులకు వానిముక్కువెంబడి రక్తమువచ్చుటకూడయతనికి తెలియదు తూలిపోవుచుండుటచేపట్టి మొగమునసీళ్లుకొట్టితిని ఏమిచేయుచున్నది తెలియక మతిమాలియున్న వానిపనులకు నీవుకినియదగదు వాటినిపట్టుదలతో ప్రతాపునకు దెలిపినేరము మోపుటమంచిదిగాదు.

మో:—అసలేనాపాడనీకుగిట్టదు భైరవుడు సలుపుదుండగముల కడ్డుకొనకత్రోదుపడితివి నన్నుపరాభవించుటనీకు వేడుక. అదిచూడవలెనని యుండియే నాకుసాయపడలేదు నేను చేయబోయినదానికడ్డనడ్డుపడితివి దానివలన నాపైనీకుకోపము గలదని చెప్పగలను.

భీమ:—నీవు మోపిననిందను రుజువుచేయజాలవు. మమ్ము వంచనజేయదలంచితివి. గోరంతలు కొండంతలుగ పెంచి ప్రతాపునకు జెప్పుచుంటివి మాకు విరోధముగలిగింప జూచుటము నీకుమంచిపనిగాదు.

భైరవుడు తెలివి వచ్చుటచే లేచినాడు

ప్రతా:—భైరవా! యేమియీ పురంత్రిని నేనింటలేనంతమాత్రముచె దుగుణమునకు పూనుకొని మోహినిపైబడి యల్లరిచేసితివి నేనుప్రేమించిన దానిని యవమానపరచి నాకు కోపముదెప్పించితివి ఇట్టి [illegible] చినయూరకొందునను కొంటివా? సమయమునకు లేకపోతిని ఏమినీ తెగువ పైబడిబలవంతము జేసితివిగా జాగ్రత.

భైర:—ఏమంతమునిగిపోయిన ప్రమాదముగలిగినది. పగలమాటలను నమ్మినన్నింత దూషట తగదు ఏమిచేసితినో నాకు తెలియదు తెలివిలేనప్పుడు చేసినదానికై మొగమాటము లేకుండతూలనాడుచుంటివి. బాగుబాగు. నీవాడినట్లెల్ల పడియుందుననుకొంటివా! అంతచేతగానివాడనుగాను. నీకన్న పౌరుషమునాకుగలదు. ఉంపుడుకత్తెమాటలునమ్మి నాతో వైరము తెచ్చిపెట్టుకొనదలంచితివేని కానిమ్ము.

మో:—ఏల బొంకెదవు. బొత్తిగ తెలివిలేక చేసిన పనిగాదు. ఇప్పుడేమియు తెలియనివానివలె నటించుచుంటివి. నీకు నాపై వలపుగలదు. లేకున్న నన్నావిధముగ నవమానమునకు పాలుచేసి ముద్దుపెట్టుకొనుటకుం జూచెదవా? చేయవలెననియె

చేసితివి. భీముడు నీప్రాణమునకు దేవునివలె నడ్డుపడెను గాని లేకున్న నీవుచేసినదుర్మార్గమునకు తగినశిక్షపొందియేయుందువు.

ప్రతా:—నీవికముందు చాలజాగ్రతగనుండనిచో నీతాళముపట్టెదను. నేనుచేరదీసినదియపద్దమైన తలంపక నీకి పాకము బట్టితివి. ఈతప్పు సహింపరానిది. దండింపదగినదియైనను. తప్పు తాగి తెలివిలేక చేసినదగుటచే యీసారికి క్షమించవలసి వచ్చినది.

భై:—వలపుబాడి పలుకులకు వశమై వైరము తెచ్చుకొనదలంచినచో కానిమ్ము. అపాయమున కెదురుచూతుము.

ప్రతా:—నీవాడినదెల్ల నాటగ జూతుమందువా! ఏమి నీపోగాలము. చేయరాని పనిచేసి యెదురుకొనుచుంటివి. నీవేషము సాగనివ్వను. నీకూళతనము కట్టిపెట్టుము. బ్రతుకదలచినచో నడగి యుండుము. లేకున్న నిన్నువిడువను. భద్రమనిన తోడనే భైరవుడు లేచి కలబడబోయినాడు. ప్రతాపుడును సిద్ధపడినాడు. భీముడడ్డుకొని

భీము:—ఆడుదానికై మనలో మనము కొట్లాడి చావనేల. చేసినంతకాలము కూడి పనిచేసితిమి. అప్పులుతీరినవి. ఎవరిదారి వారు చూచుకొందము ఎందుకీగోడవ. నడవండి పోదము.

ప్రతా:—అలాగుననె చేయుదము. చిల్లరఋణములు మిగిలియున్నవి. వాటినికూడ తీర్చివేసి లేచిపోవచ్చును. రేపు సాయంకాలము బయలుదేరిపోయి మాయింటికి కన్నము వేయు

దము. అది సాగించిన బెడదవదలిపోవును. అందుకై ప్రయా ణము సిద్ధము చేయుడు.

భైరవ భీములిరువురును ప్రతాపుని యవమానవా క్యములకు లోలోరగులుచుండిరి. ప్రతాపునింట పడిదోచు కొనుటగదాయని సంతసించిరి. ఆయుధములు రివాల్వరులు గైగొని సిద్ధపడిరి. సాయంకాలము మితముగ సారాయి త్రా గి తిళ్లుతిని బయలుదేరి గుఱ్ఱపుసానునకువచ్చిచేరిరి. ఏర్పాటు లన్నియు సరిచేసికొని (రెండు ఝూములకు) బయలుదేరి జ యదేవునియిల్లు చేరి లోగిటలోప్రవేశించుటకు తెరువవలసిన తలుపులను ప్రతాపుని నియామాకము ప్రకారము తెరచి లోనప్రవేశించిరి. వెల్లియువెళ్లుటతోడనే జయదేవునినోట గు డ్డలుగుక్కి యినుపపెట్టె తాళపుచెవి యిచ్చెదవా యనవ రసముగ ప్రాణము పోగొట్టుకొందువాయని రివాల్వరు చూ పియడిగిరి. జయదేవుడు వచ్చినగుంపునుచూచి ప్రాణము ద క్కదని వెంటనే తలగడక్రింద దాచిన తాళమును తీసియిచ్చె ను. జయదేవుని మంచమునకంటగట్టిరి. ప్రతాపుడినుపపెట్టె తెరచియున్నదంతయు తడుముకొని వెడలిపోవుచుండెను. భై రవుడు ప్రతాపుని చెలియలనుచూచి తలపంకించి పోవువా రికి వెనుకంబడి కమల మెడతడుముకొనెను. ఆమె వెంటనేలే చినది. వారినందరినిచూచినది. నోటమాటరాలేదు. వారు వెలుపలకుదాటిరి. ప్రతాపుడు భీముని తప్పమిగిలిన వారినం దరి పంపివేసెను. భీముడు తాను లీలగదిచెంతకుపోయి, భీము

నిచే తలుపుతెరపించి, నిదురించులీలను సందిటబట్టి యరవ బోయిన నోరునొక్కి పెనుగులాడిన గట్టిగనదిమిపట్టి వెలుప లకు దీసికొనిపోన పాట్లుపడుచుండెను. కమల పరులింటచొర బడుట తండ్రి కట్టివేయబడియుండుటగని దొంగలని యరచిన ది. ఆకేకకు విజయుడు రాధ మొదలగువారు వచ్చిరి. తా ను తండ్రి కట్లువిప్పుచు వచ్చినవారినిచూచి లీల కనుబడకపో వుటచే మోసము జరిగియుండునని తలంచి విజయుని పోయి లీ లను చూడుమన్నది. అతడుచని లీల గదిలోలేకుండుటగని వెలుపలకువచ్చెను. ప్రతాపుడు లీలను బలవంతముగ కొని పోవుచుండెను. విజయుడు చూచివెంటనే ప్రతాపుని సందిట నున్న లీలను తప్పించబోయెను. భీముడదిగని తనచేతనున్న రివాల్వరునుచూపి బెదిరించి పారిపోకుండ పట్టిపురిచికట్టి లీలా విజయుల నరవకుండ నోటగుడ్డలు కుక్కి గుఱ్ఱముపై నెక్కిం చుకొని పరుగెత్తించిరి. తెల్లవారుసరికి యరణ్యమును సమీ పించుచుండిరి. చెరువు సమీపించి కాలకృత్యములను దీర్చు కొనుటకు కట్లనువిప్పి నోటగుడ్డలుతీసిరి. అన్నియు నెరవేరినవి. తిరుగప్రయాణమునకు సిద్ధపడిరి. విజయుడు ప్రతాపునితో యెందుకీవిధమున తండ్రి యిల్లుదోచి మమ్ము బంధించికొనిపో వుచుంటివి. ఏమియన్యాయమిది యని యడిగెను. భీముడు చెంతకువచ్చి విజయుని నెత్తిపై నొక్కచరపుచరచి నోరు మూయుము. అతికప్రసంగముచేయకుము. ప్రేలుచుంటివా నీ ప్రాణమునీకుదక్కదనెను. విజయుని కాచరుపు మిగుల కోప

ము జనింపఁజేసినది. వెంటనే భీమునిపైకెగయబడి క్రిందపడవే
సెను. ప్రతాపుడు వచ్చి విజయునిపైఁబడినాడు. విజయుఁడొ
కచేతితో భీముని కొట్టిపట్టి రెండవచేత ప్రతాపునివద్దనున్న రి
వాల్వరును లాగుకొనెను. ప్రతాపుడతనిచేత రివాల్వరుంచిన
ప్రమాదమని యూడదీసికొనఁబోవుచుండెను. ఈ దొమ్ములా
టలో భీముడు తప్పించుకొనిలేచి తన వద్దనున్న రివాల్వరు మడ
మతో విజయుని నెత్తిపై నొకపెట్టుపెట్టెను. దానితో విజ
యుడు చాపచుట్టుగ నేలగూలినాడు. ఆసమయమున మో
టారుకారు ధ్వనిచేయుచు వచ్చుచున్నది. లీల యదికనిపెట్టి
దుర్మార్గులు బాధించుచుండిరి. రక్షింపుడురక్షింపుడని పెద్దపె
ట్టునయరచినది. అది విని కారును వెంటనే వారిచెంతకువచ్చి
యాగినది. అందు ఇరువురుకలరు. వచ్చినవారు పడియున్న విజ
యుని ప్రతాప భీములను లీలను జూచి యేమిదియనియడిగిరి.
ప్రతాపుడు మీకెందుకానివిషయము పొండని మారుపలికెను
లీల వీరిరువురును నన్ను బలవంతముగ బట్టితెచ్చుచుండ నీతడడ్డు
పడెను. అతనిని కొట్టి పడవేసి నన్నుచెరపట్టుకొని పోవనున్నా
రు. రక్షింపుడనివేడినది. ఎందులకీదుర్మార్గము. మంచిపనిగాదీ
మెను విడచిపొండని పలికిరి. ప్రతాపుడు వినక లీలను రమ్మని
లాగుచుండెను. తీసికొనిపోనివ్వమని వారు తిరుగబడిరి. ప్రతా
పుడును భీముడును వచ్చినవారిపై కలియబడిరి. వీరివద్దనున్న
రివాల్వరులను వారు బలవంతముగ లాగుకొని వీరిరువురిని
మెత్తగ తన్నిరి. దానితో కొంతబుద్ధివచ్చినది. వీరితో గుద్దు

లాడుచు కాలయాపనచేసినవో తమగుట్టు బయటబడి యపాయమువచ్చునని ప్రతాపుడు గుఱ్ఱమునెక్కగనె భీముడును తడవుకొనుచు నతనిని వెంబడించినాడు. నిమిషములో వారిరువురును దాటిపోయి ప్రాణములను దక్కించుకొనిరి.

వచ్చినవారు విజయుని గాయమునుచూచి జాలిపడి కట్టుకట్టి కారులో నెత్తిపెట్టి లీల నెక్కించుకొని తమ గ్రామమునకు తీసికొనిపోయిరి.

ప్రతా.—తోత్తుకొడుకులు చేచిక్కినపక్షిని విడిపించుకొనిపోయిరి. ఏనై పునకుపోవుచున్నది. తెలిసికొంటిని, కాని మ్మ్మ వీండ్రినుమాత్రమువిడిచి పెట్టకూడదు.నా చిరకాలపుకోరికపరిపూర్తి చేసికొనకుండ యూరకొనజాలను. ఎక్కడనుండి సమయమునకు దాపరించిరో ముండాకొడుకులు. నలుగురై పోయిరిగానియిప్పుడుమాత్రము పిడిచిపెట్టియుందునా? లీలనెట్లైనను పొందితీరవలెను. నాపంతమునెగ్గవలెను. అంతవరకుపట్టినపట్టువదుపను.

భైరవుఁడానాఁడు మోహినితో సరసములాడుటయునది. యూమెసహింపక ప్రతాపుడుగావేగమే దానినివిన్నవించుటయు నదిపురస్కరించుకొని ప్రతాపుడు భైరవభీముల నిరువురనుతూలనాడుటయు, మనము వినియుంటిమి. అందులకు భైరవుఁడు కోపించి, ప్రతాపునకుపరాభవముగావింప వనము నిశ్చయించుకొనెను. దానినినెట్లొనరింపఁగలనని సూత్రమును వెతుకనారభించెను. దాసుసోములు భైరవునపుచాలప్రియులు. అతని మాటలకడుగుదాటరు. భైరవునకుమంచియోచనకుదిరినది. తాను చేయనిశ్చయించి కార్యము దాసు సోములు తోడ్పాటువలన నిరాటంకముగ నేరవేర్చుకొనవచ్చుననితలంచెను. వారినిరువురినిపిలచి, దూరముగగొనిపోయి మనకులాభించుకార్యము నూహించితిని, నెరవేర్ప గలిగినచో విస్తారము సొమ్ము చేపడగలదు. ఆమార్గముప్రతాపుడేమనకుదారిచూపినాడు. వారియింటబడిమనము దోచిన దానిలోమనకేమియుపంచియిచ్చుననీ, తోచదు. అందుచే మనము ప్రతాపునకుఁ దెలియకుండపోయి, లొడ్డులొసుగుతడవికొనవలెను. మొన్న మనదోపిడిలో ప్రతాపునితల్లితాలూకు వస్తువులు లేవు. అవికమలస్వాధీనములోనుండిదాచబడియున్నవట. మొన్న నాసంగతిజ్ఞాపకమునకురాలేదు. వచ్చినవాటినిగూడ సంగ్రహించియే యుండుననిప్రతాపుడు పలికినాడు. మనము ప్రత్యేకముగఁబోయి సంపాదించుకొనగలిగితిమా యిక్కడపడియుండవలసినపనియుండదు. అవిపదివేల విలువకు మించియుండుననివింటిని, ఎవరికిని తెలియనీయకుఁడు.

జయదేవుడు కొడుకుదుర్మార్గమునకు సహించలేకధనపురమునకు బోయి నివశించుచున్నాడనివింటిని. నేనుముందుగబోయి యా సమాచారమును, ప్రవేశించుమార్గమునుదెలిసికొందును. మీా రితరులకుఁదెలుపకుండ చల్లగబయలుదేరివచ్చి తానులయొద్ద నన్నుకలసికొనుడు. వర్తకులవలెనాయూర సంచరించుసమ యముకనిపెట్టి వాటినిసంపాదింతము నేనీనాడేపోవుచుంటిని, మీారురేపుసాయంకాలముసగాని వీలులేకున్న మూడవనాడుగా ని బయలుదేరిరండని తనకుగావలసిన రివాల్వరును కైజారు ను సరిజేసుకొని భోజనముచేసి యందరుమాటుమణిగిన వెంటనే వాటినిధరించి బయలుదేరిపోయెను.

గుఱ్ఱపుతానునద్ద దాసును సోములును వచ్చితననుకలిసి కొనువరకు నందుండెను. మరునాడు బయలుదేరి వారు మూ డవనాటియుదయమున భైరవుని కలసికొనిరి. వారుముగ్గురు గు ఱ్ఱములపై బయలుదేరి ధనపురమును చేరివర్తకులువలెసంచరిం చుచు జయదేవుని మందిర రహస్యములను గనుగొనుచుండిరి. ఇల్లుచిన్నది. లోనప్రవేశించినచో పట్టుపడిపోదుము. సాధన మేమాయని యొకనాటిరాత్రి యూరివెలుపలి దేవాలయ ప్రాంతమునుజేరి చేయఁదగినదేమియని చాలనరకు మాటలాడి యాయిల్లు చొరవనవసరములేకుండ నగలపెట్టెను వీలుగఁ బ డయగలమార్గమును గనుపెట్టిరి. మరునాడునిశిరాత్రివేళ గా లివీలును చూచి జయదేవుడు కాపురమున్నయింటికి నాలుగు మూాలలను కెరసనాయలుగుడ్డలనుబెట్టి యొక్కమారుగ నన్ని

టికిని యగ్నినంటించి యొకచోనిలచి వేడుకగజూచుచు తమ కార్యమును సఫలముచేసికొనంజూచుచుండిరి. నాలుగుమూలలు నంటుకొని కాలుచున్నదియిల్లు. రాధ యింటగల సామాను వెలుపలకుజారవేయుచున్నది. జయదేవుడు లోకులవలన రావలసిన ఋణ పత్రములను సంతరించుకొనుచు నీవలంబడెను. కమల తనకు ప్రాణపదమైన నగల సందుకాను చంకను సంతరించుకొని వెలుపలకు వచ్చినది. పురమున గలవారందరు గుమిగూడి యగ్నినార్పం బ్రయత్నించుచుండిరి. భైరవుడు దాసు సోములు నగలపెట్టెను గైకొనివచ్చిన కమలను సురక్షితమగు ప్రదేశమున జేర్చ నాదరించు సన్నిహితబంధువులవలె నెమ్మదిగ నామెను గుంపునుండి దూరముగ గొనివచ్చి యామెయరచినచో నితరులకు వినరాకుండునట్లు పల్లకిమోయు బోయలవలె "హోం యోం" యని గట్టిగ నరచుచు నామెనెత్తుకొని పరువిడి గుఱ్ఱముపై కమలనెక్కించి భైరవుడామె వెనుక గూర్చుండ దాసు సోములు వేరొకగుఱ్ఱమునెక్కి భైరవుని వెంబడించిరి. కమల విడిపించుకొనుటకు చాల ప్రయత్నముచేసి విసిగి వేసారినది. అలసటకూడ జనియించినది. వారిగుఱ్ఱములు మహావేగమున పరువెత్తుచు మరునాడు పదిగంటలవేళకు కళ్యాణపుర పరిసరారణ్యమునకు చేరుకొనిరి. ఇంతలో రామపుర జమీందారుని కుమారుడు రామచంద్రుడనువాడిరువురు స్నేహితులతో తనమామిడితోటయందుగల పుష్పవనమునకు బోవుచుండిరి. భైరవునిచే కొనిపోబడు కమల సుందరాకారుల

గు యవ్వనులనుగనినతోడనే ధైర్యముకలిగి యన్యాయముగ వీరు ననుగొనిపోవుచుండిరి. విడపించి పుణ్యము గట్టుకొండని మొఱబెట్టినది. అదివిని రామచంద్రుడు స్నేహితులు గలసి వారిగుఱ్ఱముల నాపి కమలను విడిపింపబోయిరి.

భై:—మీరడ్డగించిన మేమూగమనిగుఱ్ఱమునదలించెను రామచంద్రుడు దాని కళ్లెములను బట్టి కదలకుండనాపెను. గుఱ్ఱము కదలలేదు. భైరవుడు దిగి యాతనిని గెంటెను. ఈ లోపుగ కమలదిగి వారి వెనుకకు పారిపోయినది. దాసు సోములు గుఱ్ఱములను దిగి వారినెదురుకొని పొమ్మనుచు గెంటివేయుచుండిరి. రామచంద్రుని స్నేహితులు తక్కిన యిరువురితోను రామచంద్రుడు భైరవునితోను గెంటులాడుచు పోనివ్వమని యొకరును ఎట్లాపగలరో చూచెదమని మరియొకరును పెద్ద గొంతుకలతో మాటలాడుచుండ తోట మాలెలు తమయజమాని కంఠస్వరమువిని బడియలు బట్టుకొనివచ్చి భైరవాదులను మర్ధించిరి. వచ్చినవారెక్కుడుగనుండుటచేత తమమాట సాగదని నెమ్మదిగ భైరవాదులు తప్పుకొనిరి. రామచంద్రుడు తన పూలతోటలోని గృహమునకు కమలను గొనిపోయి యామెయుదంతమునడిగి తెలిసికొని తండ్రి వద్దకు బంపదలంచెను ఆమె రామచంద్రుని రూపమును సాహసమును గని తనకు తగిన వరుడని నిశ్చయించుకొనినది. మదనవికారమునకు లోనై తన భావమును చూపులచేతను చిరునగవులచేతను వెల్లడించుచు తనియుచుండెను. రామచంద్రుడు పురమునకు వర్తమానమంపి

బండిని తెప్పించి యామెనందెక్కనియమించి స్నేహితులనుగూ డి బండివెంట తనయింటికిజనెను కమలను బండినుండిదింపి లో నికిగొనిపోవ నియమించి తల్లిచెంగటకామెను వెంటబెట్టుకొని పోయి జరిగినవృత్తాంతమునుదెలిపెను అమెజరిగినవిపరీతమునకు వింతపడియాపద గడచినందుకు సంతసించెను రామచంద్రుని తల్లిభానుమతి కమలను గనుటాదిగ యామెరూపములకు విన యవిధేయతను గుణమును గనిమెచ్చుటయెగాక యామెతన కో డలైనమెచ్చుటగనుండునని తలచినది జయదేవివు కూతురసి వి ని తనదగ్గరబంధువుల మనుమరాలనిపొంగినది. రామచంద్రు డు ప్రీతిగసమును కమల యోగక్షేమములను గనుగొనువాని వలె నామెతో మాటలాడి (యపేక్ష) మక్కువ దీర్చుకొనుటె ట్లుసాధ్యపడునాయని తలపోయును. అవయవశృంగారమునకు గుటకలుమ్రింగును. అడిగినదేయడుగును. ముందుమాటతోచ క మందమతిగ నిలచును. కమల నొప్పించిన తల్లిచేపట్టనీయ కొనునోలేదోయని సంకోచపడును. తల్లికుమారులిరువురు నొ కనాడు కమల విషయమై మాటలాడుచు నామెవచ్చి చాలకాలమైనది. మనయింట నట్టిపెట్టుకొనుట మంచిదికాదు తండ్రి యెందున్నది తెలిసికొని యామెనాతనికడకు బంపుట మంచిది జయదేవునితో మీకమలను మావానికివ్వవలసినదని కబురుచేయవలెనని యున్నది దానికత డడ్డుచెప్పక యొప్పుకొ నుననినానమ్మిక. అతడెందున్నది తెలిసికొనివచ్చుటకెవరినేనిబం పుము నీకభ్యంతరము లేకపోయినచో నేనుపోయి యాతనినడి

గివచ్చెదను. రామచంద్రుఁడిదివినిలోలోన మురిసెనుగాని పై కేమియు నెఱుగని వానివలెను వినియు వినని వానివలెను బదు లుపలుకలేదు కమల వారిసంభాషణ నంతయువిని భానుమతి తన్నుకడలుగ నేలుకొనుతలంపుగలిగి యుండుటకలరినదిగాని యీమాటకు రామచంద్రుఁడు సమాధానమీయకుండుట యనురాగములేని కతమునననో, సిగ్గుకతముననో తెలియమిచే పరి తాప పడినది. రామచంద్రునకు తల్లివాక్యములమృతప్రాయ ముగదోచినవి. రామచంద్రుఁడటనుండి కదలిచని జయదేవుఁడెం దున్నది కనుగొని వచ్చుటకొకనిని ధనపురమునకుఁబంపెను. అంతలోనొకడటకువచ్చి రామచంద్రునిగని అయ్యా! మిమ్ము లనాశ్రయింపవచ్చితినని పలికెను.

రా:—ఎవరునీవు ఎందునిమిత్తమువచ్చితివి.

ఆగంతుకుడు:—మీాసద్దుపని చేయుటకువచ్చితిని. కారు పడపుటకు కావలెననివింటిని

రా:—నీకుసర్టిపికేటున్నదా?

ఆ:—ఉన్నది చిత్తగింపుడు.

రా:—(దానిని పుచ్చుకొనిచూచి) నీవేమి ఎక్కడ పనిచేసితివి.

సుం:—సుందరమునాపేరు సర్వీసుకారుమీాదపని చేసితిని

రా:—ఏమిజీతమిచ్చువారు

సుం:—తిండిపెట్టి యిరువదిరూపాయలిచ్చువారు

రా:—ఏమిచ్చిన మాసద్దుపనిచేయుదవు

సుం:—మీాదయ భోజనముమాత్రిము మీాయింటనేర్పా టుచేయించకోరెదను

రా:—భోజనమునకేమి పనిచూచిజీతమేర్పాటుచేయుదును.

సుం:—చిత్తము

రా—నారాయణ యితనికి భోజనము పెట్టించుము. సుందరం భోజనముచేసివచ్చి కారు బాగుచేయుము. సామాసంతయు కారుగదిలోనే యున్నది. నారాయణ యాగదితాళము తెచ్చి యితనికిమ్ము.

జయదేవుని సమాచారమును తెలిసికొనివచ్చుటకు పోయినవాడతడున్న తావును తెలిసికొనివచ్చి రామచంద్రునకు దెలిపెను. అనంతర మొకనాడు కమలను తండ్రికప్పగించుటకు మంచిరోజు నియమింపబడినది. రామచంద్రుడు సుందరమును పిలిచి పెట్రోలున్నదాయని యడిగెను.

సుం—లేదండి.

రా—కొనితెచ్చిపోయుము. ధనపురమునకు పోవలయును. భోజనముచేసి కారు ప్రయాణమునకు సిద్ధముచేయుము.

రామచంద్రుడు స్నానముచేసి భోజనముగావించి కమలను ప్రయాణముచేయుమని తల్లికిచెప్పెను. కమల రామచంద్రులిరువురును పోవుటకు సిద్ధపడిరి. సుందరుడు కారుతెచ్చి వాకిట నిలిపినాడు. కమల భానుమతికి నమస్కరించి శలవుపుచ్చుకుని వచ్చి కారులో కూర్చున్నది. రామచంద్రుడువచ్చి సుందరుని

ప్రక్కను గూర్చుని తమలపాకులు వేసికొనుచుండెను కారు బయలుదేరినది. గ్రామమును దాటువరకు నెమ్మదిగనడిపించి తరువాత వేగమును హెచ్చించెను. బయలుదేరినదిమొదలు రామచంద్రుని మనమున కమల తండ్రివద్దకుపోయి యాతని యనుమతినిబడసి వివాహమాడగలను. నాయుద్యమమునకు కమల తోడ్పడి తన్ను తప్పక చేపట్టుననియు తామిరువురు నచిరకాలమున సంసార వారధి నీదుచు సుఖమనుభవింపఁగల యోగము పట్టగలదనియు తలంచుకొనుచుండుటచే కారేమార్గమున బోవుచున్నది గుర్తింపలేకపోయెను.

భైరవుడును సోములును మార్గమధ్యమున నిలచి కారు నాపించి పైకెక్కఁబోయిరి. రామచంద్రునితలంపు కారాకాత్తుగ నాగుటచే చెడినది. భైరవునిఁజూచి దిగుమని పలికెను. వాడుతినతిన్నగనుండుము గడబిడచేసితివా నీతాళముపట్టెదమని బెదిరించెను.

రా:—సుందరం వీరినిలాగివేయుము.

సుం:—వీరుమంచివారుకారు నేనట్లుచేయను.

రా:—కారువెనుకకుత్రిప్పిపోనివ్వుము

భై:—నీవుచెప్పినట్లువిని వెనుకకుత్రిప్పినప్పుడు చూచెదములె.

సుందరుడు రామచంద్రుని మాటవినక ముందునకేపోనిచ్చుచుండెను

రా:—నేనుచెప్పినవినవా! ఆపుమని కేకవేసెను

భై:—నీమాటవిను వారెవరునులేరు

రా:—నేనుచెప్పినట్లు నడపవేనిచక్రమును విడచివేచి పొమ్మని చక్రముపైచేయి వేసికారునాపబోయెను.

భైరవుడు రామచంద్రుని చేతినిచక్రముపైనుండి త్రోసివేసితి న్నగకూర్చుండుము తెగనీలిగితివాబంధించి వేసెదను నీకిప్పుడువారెవరు గింనులేరు రామచంద్రుడు సుందరముదొంగల లోనొకడనిగ్రహించిగుర్తించెను ఇంతలోకారు కాటడవి ప్రాంత మునకువచ్చినిలచినది కమలకు మీదిప్రాణములు మీదనేపో యినవి తన్నుకాపాడివివాహమాడనున్న రామచంద్రునకాపదసిద్ధ మైనది తనగతియేమగునాయని దిగులుకలిగినది భైరవుడు కమలా రామచంద్రులను కారునుండిదిగుమని యరణ్యాలములోనికిగొని పోయెను.

భై:—రామచంద్రా! కమలనన్నువరించునట్లు బోధిం చినాకుగూర్చుప్రయత్నము సలుపుము. అట్లుచేయవేని నిన్ను విడువము. నీకుసాయపడువారెవరునుండరు. నీప్రాణమునకపా యమేల తెచ్చిపెట్టుకొనంజూచెదవు ఎందుకువచ్చినప్రయాస మిది నామాటవిని సుఖముగంజీవింపజూడుము. నీవువిడిపించు కొనిపోయిన కమలనుమించినదానిని పెండ్లాడవచ్చును.

రామచంద్రుడు యోచనలోపడినాడు వీరిచేతచిక్కినాము కమ లనవమానింపకమానరు వారిలోనొకనిని పెండ్లియాడుమని చెప్పుమనుచుండిరి నేనువరింపనుండిననానోటితో యితరుల ను వరింపగలదా వచించిచోకమలయేమనుకొనును. యెంత

టియవస్థవచ్చినది. ప్రాణముపోయినసరియె మాటలాడను.

ఫై:—రామచంద్రా! మాట్లాడవేమి మౌనమునకు తగినఫలమునుభవింపగలవు కమలతోచెప్పి యొప్పించుటయొ ప్రాణమునకునీళ్లువదలుకొనుటయో నిశ్చయించుకొమ్ము పది దినములు గడువిచ్చితిమి.

—⁘—

౧౦

కృష్ణమోహన సర్కారువిజ్ఞాపురపుజమీందారుడు సాలునకుపేష్కషుపోను పదివేలరూపాయల యాదాయము వారి జమీందారిభూములవలన వచ్చును ఇతరములైన మేడలవలనను తోటలవలనను మరిరెండువెలరూపాయలువచ్చును గాని ప్రతియేట యారాబడిసరిగరాదు. ప్రతాపుని బారినుండి లీలావిజయులను తప్పించి తెచ్చి తనయింటకాపాడుచుండెను తనచేకొనిరాబడుచున్న లీలావిజయులు విడిపింపబడినాటినుండియు ప్రతాపునకు మనసుకుదురుగాలేదు తనకుజరిగిన పరాభవముచేతను చేజిక్కినవారు విడిపింపబడినందునను మతిపోయినవానివలె విచారింపగడంగినాడు వారినెట్లైనను పట్టితేపలెనని పంతముమితిమీరియున్నది. పోలీసులుతనజాడకనిపెట్టిచుండిరి మాయవేషములువేసితిరుగుచున్నను గుర్తించితిరేని తనపనిప్రమాదమునకు గురికాకమానదని సందేహము పట్టుబడినగతియేమని జంకు

మనమున భ్రాంతియుండుటచే ముందుచేయవలసిన పనికిసాహసము కలుగుటలేదు నమ్మించిమాయచేసి లీలను పొందలేకపోయినచో జన్మకుసార్థకములేదని గట్టిపట్టుదల ఎట్లుకొనిరాగలను ఏమినాథ నము రెండుతెడనలుప్రయత్నించియు సాధింపలేకపోతిని సైంధ వలద్దువలె మోహానుడద్దువచ్చినాడుకాని లేకున్ననీపాటికి నా కోర్కెనెరవేరియుండును మోహానునియింటనాయూటసాగిరాను సునాయాసముగ నిరాటంకముగలీలను కొనివచ్చుసూత్రము కనిపెట్టవలెను ఎవరివలన నేమార్గమున నీకార్యముసాధ్యమగును వారిది జమీందారీకొంప మనమెఱిగినదికాదు. సేవకులతోనిండి యుండును పట్టుపడితిమా యాజన్మాంతకారాగారవాసశిక్షతప్ప దు ఊరకొనుటకు మనసొప్పదు చేయదగినదేదో యోచనకుచి క్కదు కోరికనెఱవేరువరకునిదరపట్టదు ఏదిదారి ఎట్లుసాధింపగలు గుదునని యోచించుచుండెను. ఇంతలో మోహినివచ్చిచెంతచేరి నది. అదియతనికి తెలియలేదు ప్రతాపుని మనసుబాహ్యప్రపంచ మునలేదు. ఆచెలిమాతనిని పలుకరించినదిఅతనికదివినపించలేదు మీదచెయివెసియేమిటో మౌనము పలుకుబంగారమా మాట వరహాలుమాటపలుకరేమి. "నానాటికితీసికట్టు నాగంభట్లూ" యగుచున్నదే నావంకచూడరు చాలులెండి మాతిముడుచుకొ నకుడు ఏదిఒక్కనవ్వు ఒక్కచిరునవ్వు ముచ్చటకొకముద్దు. పె ట్టరూ ఆశకుమోసముగలిగింపకుడు నమ్మినవారిని నట్టేటదింపకు డు ఇంతనిరసనభావమైన నెట్లుభరింపగలను నాగతియేమియని కౌగలించుకొన్నది ప్రతాపుని యోచనభంగమైనది ఆమెకౌగి

లిని తప్పించి యేమిటియీ గందరగోళము నాతలంపున కాటం కముగలిగించితివి వేళపాళలేని సరసమా ఏడ్చినట్లున్నది.

మో:—యోచించుచున్నదేమో నాచెవిని వేయుడు మోసమురాదులెండి భయపడకండి దాచలేనని సందేహపడకండి. చేతనైనంతవరకు చేయజాలుదునేమో ప్రయత్నించెదను.

ప్రి:—నీసహాయమింక ముఖ్యముగ కావలయును. విని చేయ జూడవని చెప్పగలను చెప్పినదివిని చేయగలిగినప్పుడేనీకు మెప్పుచేయకున్న చోముప్పె నిశ్చయముగనొనరింపబూనినప్పుడే దొరకగలదుముద్దు చెడగొట్టినచోనొకగుద్దు. మాటవినలేని నీపనిరద్దు

మో:—ఏటికీచెలోక్తి ఏంతచాటుభారతము నేకరువు పెట్టితిరి చెప్పిచేయించుకొనక యెందులకుగోడవ.

ప్ర:—చెప్పినదానినిమారాడక చేయుదునని నాచేతచేయివేయుము.

మో:—ఎందుకుమీకంతసందేహము. నావలననెరవేరగలదైనతప్పకచేయుదును. అనిచేతచేయివేసినది.

ప్రితా:—లీలనెరుగుదువుగదా. ఆమెయిపుడు విజ్ఞాపురమునకృష్ణమోహనసర్కారువారియింటనున్నది. నాయనురాగముదానిపైనిలచినది. నామనసునగల కోరికవినియు నెరవేర్పనిరాకరించినది. రెండుతడవలు చేతంజిక్కితప్పించుకొన్నది. దానిపొందుసమకూడినగాని నాపంతముతీరదు దానినీతులు. బెట్టుసరివదలింపవలెను. నావశమును గావించుటకు చక్కని యెత్తొకటివేసినాను. నీవామంకుముండను వశపరచుకొనగలిగితివా నాతలంపు నెరవేరును.

మో:—ఓహో! ఏమికోరిక నమ్మికొనియున్న నన్ను పొమ్మని ఛీఛీయనుచున్న చితాంగినిగోరుచుంటిరి. ప్రేమించినమగనికి మరియొకసుందరిని తార్చితనసంపర్కమును విడనాడుకొనుటకే మదవతిసమ్మతించును. ఏమితలంపిది. నాతో నీమాటనిజముగ నేచెప్పుచుంటిరా! నామనముపరీక్షించుటకు పలుకుచుంటిరా! మఱియొక తెనుమీరు తెచ్చికొనినచో నాపై నలపునిలుచునా? మరియొకదానిని మీకుగూర్పనేను పాటుపడవలయునా! నానెత్తిపైనాయంతటనేను కుంపటిదిమ్మరించుకొనవలెనా! ఏమినాటక మిదిసూత్రధారితనముమెచ్చుకొనవచ్చును.

ప్రి:—నాయభిలాషను దీర్పజాలనప్పుడు నీమంచినా కెందులకు చేసికొన్న దానవా? నాయభిలాషకు తగినసంధానము చేయగలిగినప్పుడే నీనాచుట్టరికముగాని చేయఁజాలవేని నీనాటితోనికుద్యోగమె నాకునదుపాయము చేయగలిగినప్పుడునీ ముద్దుముచ్చటలుచెల్లగలవుగాని లేకున్ననీకుచేకూరుసౌఖ్యముసున్న.

మో:—నియమించినకార్యముసానుకూలముగచేసినవెనుకదానిదేలోకమని నన్నునిరాకరించి గెంటివేయరుకద అట్లుచేయనని నానెత్తిపై చేయివైచి పలుకుడు. కార్యమునకు పూనెకొనెదను.

ప్రితా:—మున్మాటికిని విడిచిపెట్టనని యిదిగో తల మీదచేయివేసి పలుకుచుంటిని.

మో:—చేయవలసిన దేదియో తెలియఁబలుకుడు. నేపోయి నెరవేర్చుకొనివచ్చెదను.

ప్రి తా:—కృష్ణమోహన సర్కారుగారు తమకొక సేవకురాలు కావలెనని పత్రికయందు ప్రచురించియుండిరి. అది బహుళ యింట పనినిమిత్తమని తలచెదను. నీవీపత్రికను గొనిపోయి సర్కారుగారిని దర్శించి మీప్రచురణమునుచూచి వచ్చితిని. మీరునియమించు పనులను చక్కగ నెరవేర్పగలనని పనియందు కుదురుము. ఆయింటనున్నలీలతో పరిచయము గలిగించుకొని నీవశముచేసికొని యుబలాటపుమాటలచేయూరించి యూరివెలుపలనుగల భైరవాలయమునకు వెంటబెట్టుకొని రమ్ము. ఏనాడు నీవులేసికొనివచ్చెదవో యానంగతిని నీవెంట నున్న వానితోచెప్పి మాకు తెలియచేయుము. మేమందు దాగియుండి కొదవపని పూర్తిచేయుదుము. సాయంకాలమె ప్రయాణము. సిద్ధపడుము. అడవి దాటువరకును నీకుతోడుగ వచ్చెదము. కలసిపోవుదము లెమ్ము. వగలాడితనమునకును మోసమునకును మోహిని జాణ. సమయము దొరికినదిగదా యడిగినదిస్వీకమానరని మాతల్లిని చూచిరావలెననుకొను చుంటిని. పైగ వెళ్ళవలసిన పనికూడవచ్చినది పనిలో పని కలసి వచ్చినది. వట్టిచేతులపోవుట బాగుండదు. తృణమొ కణమొ చేతనుంచిన సంతసించును. ఇదివరకెప్పుడును మిమ్మడిగియుండ లేదు. మంచియాభరణమొ కొంతరొక్కమొ నాకొసంగుడు. భద్రపరచుకొందును.

ప్రి తా—మోహిని కుత్సాహముగలుగుటకు కొన్ని యాభరణములను కొంత రొక్కమును తెచ్చియిచ్చెను.

మో:—అడుగక యడుగక యడిగినందుకును. ఇవ్వక యివ్వక మీరుయిచ్చినందుకును యిదియేనామ ట్టజెప్పట.

ప్రి:—తరువాత చూచుకొననచ్చును. ఏదోయిది నీతల్లికిచ్చి సంతసపెట్టుము. అనంతరము వారు బయలుదేరిరి. భీముడు మొదలగువారాగుగుడు వారినివెంబడించిరి. అరణ్యమును దాటువరకునువచ్చి మోహిని వెంటనొకనిని బ్రొమ్మని తక్కినవారు వెనుదిరిగి యొకప్రాంతమునఁజేరి. మోహిని తన యింటికిచని తల్లిచేత తాను తెచ్చినవాటి నుంచెను. తల్లితో లోలోన సంతసించి యిన్నినాళ్లందుండి యీమహాభాగ్యమా మూటగట్టు కొనివచ్చితివి. ప్రితాపు దండలమెక్కించుననుకొంటినిగాని యింతచిన్నచూపు చూచుననితలంపలేదు. చాలు చాలు. నాకతడు కనపడనిమ్ము. నాలుగు జాడించివిడచిపెట్టెదను. దీపముండగనే తడవుకొనవలెనుగాని యదికాస్తకొండెక్కిన నాపైనేముండును. నీతెలివిమండినట్లెయున్నది. కరిగిన కాసుగుంజుకొనలేని లంజె బ్రతుకలేని బికారికాకమానదు. ఎన్ని చెప్పిపంపితిని. నాబోధనబుగ్గిపాలైనది. మోహములోపడి కొట్లాడితివికాని ముందుగతికానకపోతివి. వయసు కాస్తమళ్లినవెనుకయే కుక్కలకొడుకు నెట్టనియేగాని చేతబెట్టడు. చేతడబ్బాడుచున్నప్పుడే. పండగయనియొ పబ్బమనియొ, పేరుపెట్టి యున్నది గుంజుకొనవలెను లేకున్నలాభముండదు. మాటలచే తేలించి, కౌగలింతలచేసొక్కించి, వలపింపులచేసోలించి, యున్నదంతయు నూడ్చుకొనలేకపోతివి. ఎంతనిర్భాగ్యురాలవు.

మో:—కార్యమొకటి తలపెట్టి బయలుదేరితిమి. అదికాస్త నెరవేరనిమ్ము. నీవనినట్లు కావలసినంతధనము తేగలను తొందరపడకు. దాచినదంతయు నాస్వాధీన మందేయున్నది. జట్టంతయు తప్పదాగ్రి పడియున్నప్పుడంతయు చుట్టబెట్టుకొని లేచివచ్చెదను. మనయిల్లు బంగారుకొండకాకమానదు.

శ్యా—మెలకువతో సంచరింపుము. ఏమాత్రమజాగ్రత చూపినను బ్రతుకు బ్రద్దలుకాకమానదు. అపవాదములు చాల ప్రబలముగనున్నవి. పట్టుబడినచో పాతాళమున కంట దొరకకమానరు.

మో—భయపడవలసిన కార్యముగాదు. అవలీలగనెర వేరగలదు. దానిచే మనదరిద్రము తీరును. ఇంట బడియుండి సుఖింపవచ్చును.

పోయివచ్చెదనని వెంటవచ్చిన వానితో బయలుదేరి విజ్ఞాపురమునకుబోయెను. ప్రతాపుడు తనతోడివారతో నొక చోట నిలచియుండి దాహము తీర్చుకొనుటకై చెంతనున్న లోయలోనికిబోయెను ఆసమీపమున భైరవుడు రామచంద్రుని చెట్టునకు విరచికట్టి నేనుంచిన గడువుదాటినను కమలను లొంగ దీసి యొప్పించలేకపోతివి. కమలయు నీపైయాశపెట్టుకొని యుం డుటచే నీవు జీవించియున్నంతవరకును నన్ను వరింపబోదు. నిన్ను యమలోకమునకు బంపి యామెను చేపట్టెదను. కడసారి మాటగ దెలుపుచుంటిని వినుము. ఏమనయెదవు కమలతో

నన్ను వరింపమని చెప్పెదవా ప్రాణములను పోగొట్టకొందువా తెలుపుము.

రామచంద్రుడేమియు మాటలాడలేదు దానికి భైరవుడుకోపించి దాసునుచూచి దాసూ! కమల నిటుగొనిరమ్ము. నామాటవిని నన్నుచేపట్టెదనని రామచంద్రుని విడిపింప జూచునో వానివలె మొండిపట్టుదలతో ప్రాణములుబాయ సిద్ధ పడునో తెలిసికొం దము. దాసామాటవిని కమలను గెంటుకొనివచ్చిరామచంద్రు ని కెదురుగ నిలువఁబెట్టెను కమల తమకు తటస్థింపనున్న యాపదను తలపోసియు భైరవుని మాటలు వినియు భీతిచే మాటలాడలేక నిలచినది. సోములును కత్తినూరుమని భైరవుఁడుఁ పలికెను వాడామాట వినిన వెంటనే నూరియుంచితినిదిగోయని. భైరవుని కందించెను వాడు దానినిగొని రామచంద్రునిచెంతకు బోవుచుండ తమ నిస్సహాయతను దలచి కాపాడు దిక్కులేదని గోలుగోలున నేడ్చుచు భైరవుని బట్టి వెనుకకు లాగినది ప్రతాపునకాయేడుపు వినపించినది. ఆకంఠము తపరిచితమైనదిగ దోచినది వేగముగతనవారిని బిలుచుకొని యటకువచ్చిచేరెను కమల తనయన్న ప్రతాపుడు కంటబడగనె యీనినపులివలె దాసు నొక్కతన్నుదన్ని ప్రతాపుని కౌగలించి వీడిదురంతము నుండి నన్నుకాపాడవచ్చిన యీపుణ్యాత్మునిజంపి యీపాపిన న్నుచెరుపజూచుచున్నాడని భైరవునిగెంటినది. దానితో భైరవు డుమొండిపడుచు కమల మీదికికత్తితోతిరుగబడెను ప్రతాపుడు వానినడ్డగించి కత్తినితూలించివేసెను దానితో వారిరువురునుక

లియబడిరి. కమల రామచంద్రుని కట్లు విప్పి వేసినది. భీముడు దాను మొదలగు వారు పోరుచున్న వారిని విడిపింప జూచునంతలో ప్రతాపుడు మొలలోనున్న కైజారుదీసి క్రింద పట్టియున్న భైరవుని పొడిచివేసెను. ఆపోటు వాని వక్షస్థలమున నాటి వీపును దూసికొని పోయినది. భయిరవుడు విలవిల దన్నుకొని ప్రాణములను విడచెను. అనంతరము రామచంద్రుడు కమల బందిపోటు దొంగయగు ప్రతాపుని సోదరి యని తెలిసికొని తన ప్రేమను మఱలించుకొనెను. కమలా రామచంద్రులిరువురిని గుహకు దోడుకొని పొమ్మని ప్రతాపుడు సోములును నియమించెను. రామచంద్రునకది సమ్మతముగ లేదు. పురమునకు బోవుటకు తనకు దారి తెలియదు. ప్రతాపుడు మొదలగు వారు క్రూరులు. వీరితో సగదెచ్చుకొనినచో పీడ వదలి పిశాచి పట్టుకొన్నట్లగునని ప్రస్తుత మది మెలగనుండుటచే యిష్టము లేకున్నను రామచంద్రుడు గుహకు చన నిశ్చయించెను. ప్రతాపుడు మోహినితో చెప్పిన ప్రకారమామెను కలిసికొనబోయెను. కమలా రామచంద్రులు గుహకు చేరిరి.